ప్రజాశక్తి
మంగళవారం 7 మే 2024 12 పేజీలు



ప్రకాశం బాపట్ల

• కురిసింది వాన..



వేసవి కారణంగా ఎండలతో అల్లాడిపోతున్న ప్రజలకు సోమవారం పలు చోట్ల కురిసిన వర్షంతో ఉపశమనం లభించింది. జిల్లాలోని కంభం, బేస్తవారిపేట.. తదితర చోట్ల ఓ మోస్తరు వర్షం కురిసింది.

- ప్రజాశక్తి, కంభం

• నిందితులు దొరికారు.!



మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఇంటిలో చోరీ యత్నం కేసును పోలీసులు ఛేదించారు. చోరీకి ప్రయత్నించిన ముగ్గురు బాలురను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఓ కత్తి, స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌పి జిఎస్ సునీల్ సోమవారం వివరాలు వెల్లడించారు. 3లో

• ఓటు వేసిన జేసీ



సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ రోణంగి సోమవారం ఓటు వేశారు. ఆయన ఓటు శ్రీకాకుళం జిల్లా పలాసలో ఉంది. ఒంగోలు కేంద్రీయ విద్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

- ప్రజాశక్తి, ఒంగోలు కలెక్టరేట్

చంద్రబాబు గెలిస్తే..చేసేది మోసాలే..



రేపల్లెలో మాట్లాడుతున్న జగన్, సభకు హాజరైన జనం

- మీ ఇంటి భవిష్యత్ కోసం వైసీపీని గెలిపించండి
- రేపల్లె సిద్ధం సభలో సీఎం జగన్

ప్రజాశక్తి-రేపల్లె

'రాజకీయాలలో విశేష అనుభవం, మూడు సార్లు సిఎంగా చేసిన చంద్రబాబునాయుడు పేరు చెబితే గుర్తుండిపోయే పథకం ఒకటైన ఉందా?.. చంద్రబాబునాయుడు అధికారం లోకి వచ్చాక అతను చేసే మోసాలు ఏ స్థాయిలో ఉంటాయో గుర్తించాలి.. ఇలాంటి వారి మాటలు నమ్మి మళ్లీ ఓట్లు వేస్తే గెలిచాక మోసగించడానికి సిద్ధంగా ఉన్నారు.?' సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సిద్ధం ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రేపల్లె పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. మరో వారం రోజుల్లో రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల కురుక్షేత్ర మహాసంగ్రామంలో మీ ఇంటి భవిష్యత్తు కోసం, మరో ఐదు సంవత్సరాల సంక్షేమ పాలన కోసం ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే ఇప్పుడున్న సంక్షేమ పథకాలు తీసివేస్తారని హెచ్చరించారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో 99 శాతం అమలు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి చెందుతుందన్నారు. చంద్రబాబు అధికారం వచ్చేవరకు అబద్ధపు హామీలను ఇవ్వడం, అధికారం వచ్చాక మోసం చేయడం అలవాటుగా మార్చుకున్నారని ధ్వజమెత్తారు. ఐదు సంవత్సరాల్లో చేసిన మార్పులు సంస్కరణలు ఇంటింటా సంక్షేమం మరో 15 సంవత్సరాలలో వెలుగులోకి ▶ 2లో

రైతులను దగా చేసిన ప్రభుత్వం

- అన్నదాతలకు అండగా ఉంటాం
- అడుగడుగునా టిడిపి పర్చూరు అభ్యర్థి ఏలూరికి నీరాజనం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

రైతాంగాన్ని నాలుగేళ్లుగా వైసీపీ ప్రభుత్వం దగా చేస్తుందని ఎన్డీఏ కూటమి పర్చూరు అభ్యర్థి ఏలూరి సాంబశివరావు విమర్శించారు. రైతుకి మద్దతు ధరల స్థిరీకరణ కోసం మూడు వేల కోట్లతో గిట్టుబాటు ధరలు కల్పిస్తామని జగన్మోహన్‌రెడ్డి మోసం చేశాడన్నారు. సోమవారం మార్టూరు మండలం బొల్లాపల్లి, తాటివారిపాలెం, ఇంకొల్లు మండలం గంగవరం, పావులూరు గ్రామాల్లో విస్తత ప్రచారం నిర్వహించారు. ప్రచార సభల్లో ఏలూరి మాట్లాడారు. అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతు శ్రేయస్సు కోసం కట్టుబడి ఉన్నామని చెప్పారు. వరదలతో పంటలు నష్టపోతే ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి వైసిపి పాలనలో రైతాంగానికి నెలకొందన్నారు. వైసిపి ప్రభుత్వ పెద్దలు గత ఐదు సంవత్సరాలుగా రైతులని, ప్రజలని బానిసలుగా చూశారన్నారు. సరైన వాటర్ మేనేజ్మెంట్ షెడ్యూల్ లేకపోవడం వల్ల సకాలంలో రైతుకు నీరు ఇవ్వలేక పచ్చని పంట పొలాలను బీడు భూములుగా మార్చారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం పోలవరాన్ని ఆపేసి పట్టిసీమని పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ పెద్దలు సొంత మద్యం పాలసీతో సొంత లిక్కర్ బ్రాండ్ల ద్వారా రూ.కోట్లు సంపాదించారన్నారు. రాష్ట్రంలో గంజాయికి అనధికార లైసెన్స్ ఇచ్చి యువతను ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. ఉన్నత చదువులు చదివిన యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేక చెడు అలవాట్లకు దగ్గరవుతున్నారని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు రావాలన్నా ప్రజలు ఆర్థికంగా అభివద్ధి చెందాలన్న కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ప్రజల ఆస్తులు కాపాడాల్సిన ప్రభుత్వం వారి ఆస్తులను కొల్లగొట్టే పరిస్థితి తీసుకొచ్చిందన్నారు. కొత్తగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి ప్రజల ఆస్తులకి రక్షణ లేకుండా చేశారన్నారు. పర్చూరు శాసనసభ కూటమి అభ్యర్థి తనను, బాపట్ల పార్లమెంట్ లోక్ సభ అభ్యర్థి గా తెన్నేటి కష్ణప్రసాద్‌ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.



ఏలూరికి స్వాగతం పలుకుతున్న మహిళలు



ఏలూరిని గజమాలతో సత్కరిస్తున్న గ్రామస్తులు

సేవకులుగా పనిచేస్తాం..

- జగన్ సిఎం అయితేనే సంక్షేమం, అభివృద్ధి
- వైసిపి దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

భవిష్యత్తులోనూ దర్శి నియోజకవర్గానికి సేవకులుగా పని చేస్తామని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమం, అభివద్ధి జరుగుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం తాళ్లూరు మండలంలోని శివరాంపురం, కొర్రపాటివారిపాలెం, తాళ్లూరు, కొత్తపాలెం గ్రామాలలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నందినిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలు బూచేపల్లికి ఘన స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించి.. పూలు చల్లుతూ హారతులు పట్టారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలందరి కోసం నవరత్నాలు పెట్టి నేరుగా లబ్ధిదారులకు నేరుగా అందించిన ఘనత వైసీపీకే దక్కిందన్నారు. తాళ్లూరు మండలంలో మొగులుగుండాల చెరువును పూర్తి చేసి తాగునీరందిస్తామన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూము సుబ్బారెడ్డి, జడ్‌పిటిసి మారం వెంకట్‌రెడ్డి, మండల వైస్ ఎంపీపీ ఎడమగంటి వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీపీలు, కోటారామిరెడ్డి, పోసం మధుసూదన్‌రెడ్డి, గొల్లపాటి మోషే, ఐవి.రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు నిశంకం హనుమంతరావు, బొగ్గుల శ్రీనివాస్‌రెడ్డి, అనపర్తి బ్రహ్మయ్య, కొండ్రు భాస్కరరావు, కొర్రపాటి శరత్, ధర్మేంద్ర, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు బూచేపల్లి సమక్షంలో వైసిపిలో చేరారు.



అభిమానులు ఇచ్చిన మేకపిల్లతో బూచేపల్లి



ప్రచారం చేస్తున్న బూచేపల్లి

ప్రలోభాలకు సిద్ధం..

- నేతలకు చేరిన పైకం
- ఓటుకు నోటు పంపిణీకి రంగం

ప్రజాశక్తి-మార్కాపురం

పోలింగ్ సమయం దగ్గర పడుతోంది. మరో వారం రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయి. ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారాలతో మార్కాపురం నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను దాదాపుగా చుట్టేశాయి. మిగిలింది ప్రలోభాలే...! ఓటుకు నోటుతో ప్రలోభాలకు ప్రధాన రాజకీయ పార్టీలు రెడీగా ఉన్నాయి. ఈ పాటికే క్షేత్ర స్థాయిలో కీలకంగా వ్యవహరించే ప్రధాన పార్టీల నేతలకు పైకం చేరింది. కొద్దోగొప్పో మద్యం కూడా సిద్ధం చేసినట్లు తెలిసింది.!!

మార్కాపురం నియోజకవర్గంలో ఈ సారి ఎన్నికల్లో డబ్బు ఖర్చు బాగా పెరిగిందనే చెప్పాలి. ఇప్పటివరకు జరిగిన ఎన్నికలతో పోల్చితే... ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల ఖర్చు ఒక్కో అభ్యర్థికి ఐదింతలు పెరిగింది. ప్రధాన పార్టీలకు చెందిన ఒక్కో అభ్యర్థికి రూ.75 కోట్లు ఖర్చు చేయక తప్పడం లేదు. అసెంబ్లీతో పాటు పార్లమెంటుకూ ఎన్నికలు జరుగుతున్నందున ఎమ్మెల్యే అభ్యర్థులకు... ప్రధాన పార్టీల తరపున పోటీ చేస్తున్న ఎంపి అభ్యర్థులు కొంతమేర పైకం సర్దుబాటు చేయడంతో అసెంబ్లీ అభ్యర్థులకు కొంత ఊరట లభిస్తోంది.

మార్కాపురం నియోజకవర్గంలో 2,14,608 మంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్‌లో 1,85,000 మంది వరకు ఓటు హక్కు వినియోగించుకుంటారనేది అంచనా. ఇక్కడ పోటీ వైసిపి-టిడిపి మధ్యనే ఉండబోతోంది. వైసిపి తరపున అన్నా వెంకటరాంబాబు, టిడిపి తరపున కందుల నారాయణరెడ్డిలు పోటీలో ఉన్నారు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం నుంచి వైసిపికి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, టిడిపికి మాగుంట శ్రీనివాసులరెడ్డిలు అభ్యర్థులుగా నిలిచారు. ఆ రెండు పార్టీలు మాత్రమే ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు సిద్ధపడుతున్నాయి. ప్రస్తుతం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరుగుతోంది. నియోజకవర్గంలోని ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు మార్కాపురంలోని జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. బ్యాలెట్ ఓట్ల కొనుగోలులోనూ రెండు పార్టీలు పోటీ పడుతున్నాయి. వైసిపి నేతలు ఓటుకు రూ.3 వేలు ఇవ్వగా... టిడిపి మాత్రం రూ.2 వేలతో కొనుగోలు చేస్తోంది. పోలింగ్ కేంద్రం సమీపంలో ఓటుకు వచ్చే ముందు బ్యాలెట్ ఓటరుని పసిగట్టి చేతిలో పైకం పెడుతున్నారు. లేదంటే ఫోన్‌పే, గుగూల్‌పే ద్వారా చెల్లింపులు చేస్తున్నట్లు సమాచారం. కొందరు మాత్రం ఇరు వైపులా పైకం తీసుకుంటున్నారు. అలాంటి వారు ఏ పార్టీకి ఓటు వేస్తున్నారో అర్థం కావడం లేదు. ఉద్యోగుల్లో ఎక్కువ శాతం మంది ఓటు హక్కును అమ్ముకోవడం సామాన్యుల్లో చర్చనీయాంశంగా మారింది.

ఉద్యోగుల ఓటుకు రూ.3 వేలు ఇవ్వంగా లేనిది... తమకూ రూ.4 వేలు ఇవ్వకపోతారా అని సామాన్యులు ఎదురు చూస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల నేతలు మాత్రం సామాన్యుల ఓటు ధర ఎంతనేది ఇంకా తేల్చలేదు. ఏ పార్టీ ముందుగా ఎంతమేర ఇస్తుందో చూసి... ఆ తరువాత దానికి మించి ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది.

ఓటుకు రూ.2 వేల చొప్పున అవసరమైన పైకం ఈ పాటికే క్షేత్ర స్థాయిలో నేతలకు చేరినట్లు తెలుస్తోంది. అంతకుమించి పంపిణీ చేసేందుకు కూడా సిద్ధమైనట్లు తెలుస్తోంది. మద్యం కూడా పంపిణీకి సిద్ధం చేసినట్లు తెలిసింది. ఒక్కో అభ్యర్థి ఓట్ల కొనుగోలుకు రూ.40 కోట్లకు తగ్గకుండా సిద్ధం చేసినట్లు సమాచారం.

చంద్రబాబు గెలిస్తే..చేసేది మోసాలే..

(మొదటిపేజీ తరువాయి)

వస్తాయన్నారు. పేదవాడి బతుకులు మార్చేందుకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని గుర్తు చేశారు. చంద్రబాబు గతంలో కూటమి పేరుతో ఈ ముగ్గురి ఫోటోలతో ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. మీ బిడ్డ పాలనలో లబ్ధి పొందామని విశ్వసిస్తే, వాలంటీర్లు, సచివాలయం వ్యవస్థ ద్వారా అవినీతి రహిత పాలనను మన ప్రభుత్వం కొనసాగిస్తుందని విశ్వసిస్తే, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, రేపల్లె అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గణేష్ పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల కొనుగోలు

ప్రజాశక్తి-కొండపి

కొండపి వేలం కేంద్రానికి చతుకు పాడు, కె అగ్రహారం, మూగచింతల, గుర్రపడియ, నెన్నూరు పాడు గ్రామాలకు చెందిన రైతులు 1,131 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 966 బేళ్లు అమ్ముడుపోయాయి. వివిధ కారణగాలతో 165 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.299, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర రూ.266.07గా పలికినట్లు వేలం నిర్వహణాదికారి జి సునీల్‌కుమార్ తెలిపారు

606 పోస్టల్ బ్యాలెట్లు పోల్

ప్రజాశక్తి-కొండపి

కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలో 606 మంది సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ కుమార్ తెలిపారు. ఒపిఒలు, అదనపు పోలింగ్ సిబ్బంది కలిపి 513 మంది, హోం ఓటింగ్ వారు 93 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆర్ఒ తెలిపారు.

కోఆప్షన్ సభ్యులు సర్దార్ టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎస్‌డి సర్దార్ వైసిపికి గుడ్ బై చెప్పి సోమవారం రాత్రి తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్ర సమక్షంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌డి సర్దార్‌తో పాటు మాజీ వైస్ ఎంపీపీ షేక్ షుకూర్, వైసిపీ సీనియర్ నాయకులు పాశం శ్రీనివాసరావు, షేక్ పజ్లుల్ సచివాలయం కన్వీనర్ ఖాదర్ భాషా ఎస్‌కె యాసిన్, పటాన్ గౌస్ బాషా తదితరులకు తెలుగుదేశం పార్టీ కండువా చేసి ఆహ్వానించారు. కొండపి టిడిపి అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ సందని సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు భాషా కూనపురెడ్డి సుబ్బారావు చిగురుపాటి శేషగిరి నేలపాటి బాల శంకర్ బాబు ముళ్ళపూడి సత్యనారాయణ షేక్ అబ్దుల్ సుబాహన్ షేక్ మున్నా కనిగిరి వెంకటేశ్వర్లు చల్లా శ్రీనివాసరావు తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

50 కుటుంబాలు టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో కంభం టీడీపీ నాయకులు ఇళ్ల సోమయ్య, వేల్పుల భూపాల్, చింతలబోయిన విజయ్, కాకర్ల రవి ఆధ్వర్యంలో కంభం తెలుగువీధికి చెందిన 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మే 13న జరిగే ఎన్నికల్లో కంభం పట్టణంలో టిడిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన అప్పరబోయిన శ్రీరాములు, రమణ, అప్పారబోయిన సుశీల, మొర్రిబోయిన రంగారావు, లక్ష్మిదేవి, ఆదిలక్ష్మి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.




శ్రీనివాస్‌తో అశోక్‌రెడ్డి

టీడీపీలో చేరిన పికె టీం శ్రీనివాస్

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో నియోజకవర్గ పీకే టీం ఇన్‌ఛార్జి కొంగని శ్రీనివాస్ యాదవ్ వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌కు ముత్తుముల అశోక్ రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో అశోక్ రెడ్డి విజయం తథ్యమని, అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కంభం జడ్పిటిసి సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాసులు, పార్లమెంటు టిడిపి నాయకులు కేతం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



వైసిపి ప్రచారం దృశ్యం

తాటిపర్తి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-పెద్దారవీడు

పెద్దారవీడు మండలంలో వైసిపి యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని గుండంచెర్ల, కలనూతల, సుంకేసుల, పుచ్చకాయలపల్లి, పెద్దారవీడు, వై. చెర్లోపల్లి, సానికవరం, రామాయపాలెం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను మీ సేవకుడినని, మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రతి కుటుంబానికి మేలు చేసి ఓటు అడిగిన ఘతన సిఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అసెంబ్లీ అభ్యర్థి అయిన తనకు, ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జడ్‌పిటిసి ఏరువ చలమారెడ్డి, పెద్దారవీడు సర్పంచి దుగ్గెం చెన్నమ్మ, గొట్టం వేణుగోపాల్‌రెడ్డి, అల్లు వెంకటేశ్వరరెడ్డి, కాసు వెంకటరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వెంకటేష్‌ను ఆదరించి గెలిపించాలి

ఎన్నికల ప్రచారంలో కరణం గీత

ప్రజాశక్తి-చీరాల

వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటారని నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేష్ సతీమణి కరణం గీత అన్నారు. సోమవారం కొత్తపేటలో అన్న ఎన్నికల ప్రచారాన్ని గడప గడపకూ తిరుగుతూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక అభివద్ధి పనులు చేసి అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యారు అని అన్నారు. నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేసేందుకు ప్రజలు అందరూ సమిష్టిగా కషి చేలన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించాలని లక్ష్యంతో అనేక పథకాల రూపొందించి పేద బడుగు బలహీన వర్గాల అభివద్ధికి అహర్నిశలు కషి చేస్తున్నారని అన్నారు. గతంలో ఉన్న పథకాలతో పాటు నూతన మేనిఫెస్టోలో మరిన్ని పథకాలను పొందుపరిచి అన్ని వర్గాల వారికి అండగా ఉండేలా సంక్షేమ పథకాలు ఉన్నాయి అన్నారు. సచివాలయం వ్యవస్థను ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు, రెవిన్యూ, ఇతర సేవలను ఇంటికి చేరుస్తున్నారని అన్నారు. కావున జరగనున్న ఎన్నికల్లో అందరూ మనకు మద్దతు తెలిపి నియోజకవర్గం లో వైసిపి గెలుపుకు కషి చేయాలని కోరుతూ వైసీపీ కరపత్రంలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శాంతి ప్రియ, లల్లెమ్మలలిత, పలువురు పాల్గొన్నారు.




ప్రచారం నిర్వహిస్తున్న కరణం గీత తదితరులు

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి : అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి - గిద్దలూరు రూరల్

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని టిడిపి కూటమి గిద్దలూరు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మండలం అంబవరం గ్రామంలో ఇంటింటికి తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివద్ధి సంక్షేమం జరగాలంటే టిడిపిని గెలిపించాలని కోరారు. సార్వత్రి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట



ప్రచారం నిర్వహిస్తున్న అశోక్‌రెడ్డి

శ్రీనివాసరెడ్డి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి బుడతా మధుసూదన్‌యాదవ్, నారాయణ రెడ్డి, టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

కూరగాయల విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-సిఎస్.పురం

సిఎస్.పురంలోని కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాలలో నాలుగ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవాపథకం కార్యక్రమంలో భాగంగా 3 వరోజు శీలంవారిపల్లె గ్రామస్తులు ఆకుకూరలు, కూరగాయల విత్తనాలు సోమవారం పంపిణీ చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఇన్‌ఛార్జి డాక్టర్ ఎస్.జనార్ధన్ అధ్వర్యంలో ఈ కారక్రమాన్ని నిర్వహించారు.



విత్తనాలు అందజేస్తున్న విద్యార్థులు

ఈ కార్యక్ర మంలో విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చోరీ యత్నం కేసులో నిందితుల అరెస్టు

- ముగ్గురూ మైనర్లే
- కత్తి, స్కూటీ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్‌పి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మాజీ మంత్రి, వైసిపి రాష్ట్ర నాయకుడు శిద్దా రాఘవరావు ఇంటిలో చోరీకి ప్రయత్నించిన కేసును పోలీసులు ఛేదించారు. చోరీకి ప్రయత్నించిన ముగ్గురు మైనర్లను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఓ కత్తి, స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ కలవకోలు దుర్గా ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గత నెల 27న అర్ధరాత్రి 12.40 గంటల సమయంలో ఒంగోలు మంగమూరు రోడ్‌లోని శిద్దా రాఘవరావు ఇంటిలో సెక్యూరిటీ గార్డ్ నైట్ డ్యూటీలో ఉన్నటుల తెలిపారు. ఆ సమయంలో ఇద్దరు వ్యక్తులు మాస్క్ ధరించి ఇంటిలోకి ప్రవేశించి కత్తులతో దాడిచేశారన్నారు. ఫిర్యాది తప్పించుకొని కేకలు వేయగా పక్కనే ఉన్న గన్ మాన్ రావడంతో నిందితులు అక్కడ నుంచి పారిపోయారన్నారు. సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు ఓ బెదిరింపు లేఖను శిద్దా రాఘవరావు ఇంటి ముందు పడవేశారన్నారు. అందులో రూ. 7 కోట్ల రూపాయలు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారన్నారు. ఇవ్వకపోతే హాని చేస్తామని బెదిరించారన్నారు. ఈ కేసును సవాలుగా తీసుకొని ఛేదించడానికి అదనపు ఎస్‌పి (క్రైమ్) యస్‌వి. శ్రీధర్ రావు, ఒంగోలు డిఎస్‌పి పర్యవేక్షణలో ఒంగోలు వన్‌టౌన్ సిఐ, ఎస్‌ఐ, సిబ్బందితో 10 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి వచ్చిన సమాచారం మేరకు సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో మంగమూరు రోడ్ వద్ద స్కూటీ పై వెళుతూ ఘర్షణ పడిన ముగ్గురు బాలురులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారు తెలిపిన ప్రకారం ఒంగోలులోని చైతన్య టెక్నో స్కూల్‌లో ఈఏడాది 10 వ తరగతి పక్షలు రాసి, వేసవి సెలవులు, ఖాళీ సమయాల్లో కలసి తిరుగుతూ దొంగతనాలు చేసి డబ్బులు సంపాదించాలని భావించారన్నారు. అందులో భాగంగా గత నెల 27న అర్ధరాత్రి శిద్దా రాఘవరావు ఇంట్లోకి ప్రవేశించి అక్కడ ఉన్న వాచ్ మెన్‌ను కొట్టి పక్కన ఉన్న వ్యక్తి కేకలు వేయటంతో పారిపోయారన్నారు. తల్లిదండ్రులు నిరంతరం తమ పిల్లలకు కదలికలను గమనించాలన్నారు. ఎవరితో స్నేహం చేస్తున్నారు వారి పరిస్థితి, వారి ప్రవర్తన గురించి ఆరా తీయాలన్నార.


పోలీస్ సిబ్బందికి అభినందనలు

మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఇంటిలో చోరీ ప్రయత్నం కేసును ఛేదించిన పోలీస్ సిబ్బందిని ఎస్‌పి అభినందించారు. దొంగతనం కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన ఒంగోలు డిఎస్‌పి ఎం. కిషోర్ బాబు, ఒంగోలు వన్ టౌన్ సిఐ ఎం.లక్ష్మణ్, సిసిఎస్ సిఐలు టి. విజయ కష్ణ, మాతంగి శ్రీనివాసరావు, ఎస్ఐ టి.కిశోర్ బాబు, సిసిఎస్, ఒంగోలు వన్‌టౌన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

నేషనల్ రెజ్లింగ్ పోటీలకు శ్రీహరి

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తికి చెందిన కె. శ్రీహరి జాతీయ రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. చిత్తూరులోని డిఎస్ఎ గ్రౌండ్స్‌లో రాష్ట్ర స్థాయిలో అండర్-17 బాలికలు, బాలుర విభాగాలకు రెంజ్లింగ్ చాంపియన్ షిప్ పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ పోటీల్లో శ్రీహరి మొదటి వరుసలోనే బంగారు పతకం సాధించాడు. ఈనెల 26న జార్ఖండ్ రాష్ట్రంలో నిర్వహిస్తున్న నేషనల్ రెజ్లింగ్ చాంపియన్ షిప్-2024కు ఎంపికయ్యాడు. కోచ్ ఉమామహేశ్వరరావు శ్రీహరిని అభినందించాడు.



శ్రీహరిని అభినందిస్తున్న కోచ్ ఉమామహేశ్వరరావు

దద్దాలకు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

వైసిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌కు మద్దతుగా ఆయన సోదరీమణులు వరలక్ష్మి, పుష్ప, శ్రీదేవి స్థానిక వైసిపి నాయకులతో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని పుల్లగూరపల్లి, గోరింటపల్లి, పందిళ్ళపల్లి, ఉప్పలపాడు, గుంత చెన్నంపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి గత ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలన్నారు. తద్వారా జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల టిడిపిలో చేరిన పట్టెబోయిన పెదవేంకటయ్య, వెంకటస్వామి తిరిగి వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో దద్దాల వరలక్ష్మి, పుష్ప, వరకుమారి, పుల్లమ్మ, శ్రీదేవి, జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, పాలుగుళ్ళ మల్లికార్జున రెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, షేక్ బుజ్జి, ముడుమాల నారాయణరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, బైరెడ్డి తిరుపతి రెడ్డి, వైసిపి యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, అంబాల శేఖర్ రెడ్డి, పులి మాల్యాద్రి రెడ్డి, వాడ లక్ష్మిరెడ్డి, సూరిపోగు ఆంథోని, ఎస్.ప్రకాష్ రెడ్డి, కొండా ప్రతాప్ రెడ్డి, దుద్దుకూరు శ్రీనివాసులు, మిరియం వెంకటేశ్వర్లు, పందిటి వెంగళరావు, చీర్లదీన్నె లక్ష్మీనారాయణ, వై.ప్రవీణ్ కుమార్, ఇండ్ల బాలయ్య, గోను చందశేఖర్ రెడ్డి, ఆలా వెంకటేష్, పులి రామిరెడ్డి, బక్కా జోసఫ్ పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

హనుమంతునిపాడు : ముఖ్యమంత్రి జగనన్నతో మహిళల ఆర్థికాభివృద్ధికి భరోసా కలుగుతు ందని వైసిపి కనిరిగి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి తెలిపారు. దద్దాల నారాయణ యాదవ్‌కు మద్దతుగా మండల పరిధిలోని ఉమ్మనపల్లె, ఎస్‌సి కాలనీ, కొత్తూరు, కనకవారిపాలెం,అగ్రహారం, ఉసుళ్ల పల్లి గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంజూ భార్గవి మాట్లాడుతూ సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్నే సిఎం కావాలన్నారు. అందు కోసం సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాల నారాయణ యాదవ్, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాయం సావిత్రి, మాజీ ఎంపిపి గాయం బలరామిరెడ్డి, సర్పంచి చిన్న మరియమ్మ, బుజ్జి బాబు,ఉపసర్పంచ్ వెంకయ్య రెడ్డి, ఎంపిటిసి తిరుపతి రెడ్డి, వైస్ ఎంపిపి శోభ, బాలవర్ధి రాజు, సచివాలయ కన్వీనర్ నరేంద్ర రెడ్డి, జక్రరయ్య, మాజీ ఎంపిటిసి గరటయ్య, రామయ్య, బాలరంగయ్య, నరసింహులు, చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలస ఓటర్లపై దృష్టి

ప్రజాశక్తి-పిసిపల్లి

వలస ఓటర్లపై వైసిపి, టిడిపి నాయకులు దృష్టి సారించాయి. పిసిపల్లి మండలానికి చెందిన సుమారు 10 వేల మంది ఓటర్లు ఉపాధి కోసం బయట ప్రాంతాల్లో ఉన్నారు. బేల్దారి పనులు, ముఠా పనులు, రకరకాల పనులు చేసుకునే హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, విజయవాడ, పూణే, ముంబై, ఢిల్లీ తదితర ప్రాంతాల్లో ఉన్నారు. ఎన్నికల నేపథ్యంలో రైళ్ళు, బస్సుల్లో రిజర్వేషన్లు దొరకవని ఈ నెల 1నుంచే ఓటర్లను రప్పించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. కుటుంబ సభ్యులు, బంధువుల ద్వారా ఫోన్ నెంబర్లు తెలుసుకొని వ్యక్తి వారి ఖాతాలకు ఫోన్‌పే ద్వారా నగదు పంపుతున్నారు. నమ్మకమైన నాయకుల ద్వారా ఓటరు జాబితాలోని ప్రతి ఓటరుతో మాట్లాడి ఫోన్‌పే ద్వారా వారికి నగదు పంపుతున్నారు. రానుపోనూ ఛార్జీలతో పాటు ఖర్చుల కోసం మరికొంత పంపుతున్నారు. గతంలో విజయవాడ, హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై పట్టణాల నుంచి టూరిస్టు బసుల ద్వారా ఓటర్లను రప్పించేవారు. ప్రస్తుతం అలా కాకుండా ఎన్నిక సమయానికి ఓటర్లు వచ్చే విధంగా ముందుగానే నగదు ఫోన్‌పే ద్వారా పంపుతున్నారు. ఒక్కొక్క ఓటరుకు వారి ఫోన్‌పే లేదా బ్యాంక్ అకౌంట్లలోకి రూ.4 వేలు జమ చేస్తున్నట్లు సమాచారం.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కొండపి

ఓటు కలిగి, ఎన్నికల విధులు కేటాయించబడి, పారం-12(పోస్టల్ బ్యాలెట్)లో దరఖాస్తు చేయని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు కొండపిలో ఫెసిలిటేషను సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.కుమార్ తెలిపారు. ఎన్నికల సంఘం 2024 పార్లమెంట్, శాసనసభ నియోజక వర్గాలకు నిర్వహిస్తున్న సాధారణ ఎన్నికలలో భాగంగా ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బందిలో కొందరు అనివార్య కారణాల వల్ల మే 1 లోపు పోస్టల్ బ్యాలెట్ కోసం రిటర్నింగ్ అధికారికి పారం-12 సమర్పించలేక పోయినట్లుగా గుర్తించినట్లు తెలిపారు. అలాంటి వారు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినయోగించుకొనేందుకు అవకాశం కల్పిస్తూ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేయనివారు ఈనెల 7,8 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సంబందిత నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పెసిలిటేషన్ సెంటర్లలో పారం-12ను, ఎన్నికల డ్యూటీ ఉత్తర్వుల ప్రతిని, ఓటరు గుర్తింపు కార్డు వివరాలతో రిటర్నింగ్ అధికారికి సమర్పించాలన్నారు. అర్హత కలిగిన ఎన్నికల సిబ్బంది అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న కదిరి పార్థసారది

వైసిపి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

సిఎస్.పురం : పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ఆశీర్వదించాలని కదిరి పార్థసారధి కోరారు. సిఎస్‌పురం గ్రామ పంచాయతీ పరిధిలోని దర్శి, తిమ్మక్కపల్లి గ్రామాల్లో వైసిపి కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి మద్దతుగా సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారధి మాట్లాడుతూ ఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ డైరెక్టర్ ఈర్ల వీరాంజనేయులు, మాజీ ఎంపిటిసి మునగల నారాయణరెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి-చీమకుర్తి

పేదల సంక్షేమమే తన ధ్యేయమని వైసిపి సంతనూతల పాడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. ండల పరిధిలోని పులికొండ, బూసరపల్లి, ఆర్‌ఎల్‌పురం గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నిలలో తనను ఆదరిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. వైసిపి ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమని తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేస ుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి జె.శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షుడు పమిడి వెంకటరావు, కత్తి రమణారెడ్డి,జి.ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి నాగార్జున

బహుజనులకు రాజ్యాధికారమే బిఎస్‌పి లక్ష్యం

ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ధరణికోట లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి -కనిగిరి

బహుజనులకు రాజ్యాధికారమే బిఎస్‌పి లక్ష్యమని బహుజన సమాజవాది పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ధరణికోట లక్ష్మీనారాయణ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కనిగిరిలో పర్యటించారు.ఈ సందర్భంగా విలేకర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో 80 శాతం బడుగు బలహీన వర్గాల బహునులు ఉన్నారని తెలిపారు. వారు రాజ్యాధికారానికి దూరంగా ఉండటం బాధాకరమన్నారు. బడుగు. బలహీన వర్గాల వారు అభ్యున్నతి సాధించాలంటే తప్పనిసరిగా రాజ్యాధికారం పొందాల్సిన అవసరంఉందన్నారు. రాష్ట్రంలో 80 శాతం బహుజనులు ఉన్నప్పటికి 20 శాతం ఉన్న రెండు సామాజిక వర్గాలు మాత్రమే రాజ్యాధికారాన్ని అనుభ విస్తున్నాయని తెలిపారు. ఫలితంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కుంటు పడిందన్నారు. బహుజనులకు రాజ్యాధికారం తీసుకురావాలనే లక్ష్యంతో బిఎస్‌పి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. బిఎస్‌పి కనిగిరి నియోజక ఎమ్మెల్యే అభ్యర్థి తాతపూడి ప్రభుదాస్, తనను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా ఇన్‌ఛార్జి మరియదాసు, బిఎస్‌పి కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి తాతపూడి ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మీ నారాయణ

'వెలిగొండ' నీరు తెస్తా : గొట్టిపాటి

ప్రజాశక్తి-దర్శి

తనను ఆదరిస్తే దొనకొండ మండలానికి వెలిగొండ ప్రాజెక్టు నీరు తెచ్చి సాగు, తాగునీరు అందిస్తామని టిడిపి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని వద్దిపాడు, సంగాపురం, చిలకలపల్లి, అనంతవరం, కలవలపల్లి, వీరేపల్లి, నడిగడ్డపాలెం, మంగినపూడి, సిద్దాయి పాలెం, నారపరెడ్డిపల్లి, బసిరెడ్డిపల్లి, కొచ్చర్లకోట ఎస్‌సి కాలనీ, కట్టకిందపల్లి, పుల్లాయపల్లి గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ దొనకొండ మండల ప్రజలు తాగు నీరు లేక ఇబ్బంది పడుతున్నారని, ఎన్నికల ప్రచారం వచ్చిన చంద్రబాబు నాయుడుకు వివరించగా ఆయన స్పందించినట్లు తెలిపారు. తాగునీరు, సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, ఎఎంసి మాజీ చైర్మన్ రాచగొర్ల వెంకటయ్య, నాయకులు మిట్ట కోటిరెడ్డి, బండ్ల వెంకట్‌నారాయణ, పెమ్మసాని లక్ష్మీనారాయణ, చొప్పరపు మైఖేల్ బాబు, కె.శేషయ్య, విప్పర్ల కోటేశ్వరరావు, యాగంటి వెంకటరామయ్య, ముదిరాజు కోటయ్య పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

టిడిపిలో చేరిక

ముండ్లమూరు మండలం వేములబండ గ్రామానికి చెందిన పలువురు టిడిపిలో చేరారు. గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త డాక్టర్ లలిత సాగర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దర్శికి చెందిన కిరాణా మర్చంట్ నాయకులు, చందలూరుపూర్ణచంద్రరావు గుండెపోటుతో చెందగా ఆయన మతదేహానికి దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యతో కలిసి లలిత సాగర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


పోలింగ్ కేంద్రంలో పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

పోలింగ్ కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-దర్శి

స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఓటింగ్ సరళిని పరిశీలించారు. పోలీసు కేంద్రంలోని వసతులు గురించి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంవిఎస్. లోకేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో సినీ రచయిత కోన వెంకట్

సంక్షేమ పథకాలే జగన్ ధ్యేయం

ప్రజాశక్తి - కర్లపాలెం

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారని సినీ రచయిత కోన వెంకట్ అన్నారు. వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి కోన రఘుపతిని గెలిపించాలని మండలంలోని పెదపులుగు వారిపాలెం గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి పథకాలు, విధానాలు పేదల సంక్షేమం, అభివృద్ధి కోసమేనని అన్నారు. మరోసారి వైసిపి అధికారానికి వస్తే పేదలకు మరింత సంక్షేమం అమలు జరుగుతుదని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో పొందిన లబ్దిని గుర్తు చేసుకుని ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మసీదులో ప్రార్థన చేస్తున్న ఆనందబాబు, కృష్ణ ప్రసాద్

టిడిపి అభ్యర్థుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలు, వద్దేపల్లి గ్రామాల్లో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి నక్కా ఆనందబాబు, బాపట్ల ఎంపి అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు నాయకులకు ఘన స్వాగతం పలికారు. అద్దేపల్లిలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈసందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మైనారిటీ నాయకులతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేస్తే బిజెపి ఖాతాలోకి చేరుతాయని వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తుందని అన్నారు. వైసిపి ప్రచారంలో వాస్తవం లేదన్నారు. టిడిపి, జనసేన ముస్లింలకు అండగా ఉంటాయని పేర్కొన్నారు. గతంలో బిజెపి ప్రభుత్వం పాలనలో ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనలు టిడిపి చేపట్టిన ఘటనలు గుర్తు చేశారు. గత ఐదేళ్లుగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదని అన్నారు. ఎంఎల్ఎగా తనను, ఎంపిగా కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శ తూనుగుంట్ల సాయిబాబా, టిడిపి మండల కన్వీనర్ వాకా శేషబాబు, మాజీ అధ్యక్షులు వై కరుణ శ్రీనివాసరావు, ఎడ్ల జయశిలరావు, కనపర్తి సుందరరావు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో కౌన్సిరల్ ఎం నాగేశ్వరరావు

అన్నా రాంబాబు విజయం అవసరం

ప్రజాశక్తి - మార్కాపురం

నిజాయితీ కలిగిన వైసీపీ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు విజయం ప్రజలకు అవసరమని పట్టణంలోని 24వ వార్డు కౌన్సిలర్ ముసేట్టి నాగేశ్వరరావు పేర్కొన్నారు. వార్డులో ఆయన ఇంటింటి ప్రచారం సోమవారం నిర్వహించారు. అన్నా రాంబాబు దానగుణం, పేద విద్యార్థులను ఆదుకున్న విషయం, తాగునీటి ఎద్దడి సమయంలో నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేసిన విషయం గుర్తు చేశారు. ఎంఎల్ఎగా రాంబాబును, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు.

విద్యార్థులకు యుటిఎఫ్ ప్రోత్సాహం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను యుటిఎఫ్ ప్రోత్సహిస్తుందని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం సత్కరించారు. భవిష్యత్తులో మంచి మార్కులు సాధించి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మండల స్థాయిలో ఇంగ్లీషు మీడియంలో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థి రావు ప్రభాత్ కుమార్, ఆత్మకూరి హనుమ, మండల స్థాయిలో తెలుగు మీడియంలో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన ఇంకొల్లు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థి బి అభిక్ కుమార్, పావులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థి గుంజి అంకమ్మకు జ్ఞాపిక అందజేసి అభినందించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె వినయ్ కుమార్, అడుగుల శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు బి బిక్షాలు, జిల్లా కార్యదర్శులు యు చెంచయ్య, వి విజయలక్ష్మి, అకడమిక్ జిల్లా కన్వీనర్ చిలుకూరి హనుమంతరావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ సమత, ఎస్‌కె మస్తాన్‌వలి, పి సత్యనారాయణ, శివరామకృష్ణ, ప్రభాకరరావు, పుష్పావతి, అనిత, వి ఉదయకుమారి, శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న యుటియఫ్ నాయకులు

టిడిపిని గెలిపించండి..వెలిగొండ పూర్తి చేస్తాం

ప్రజాశక్తి - పొదిలి

టిడిపి అధికారంలోనే వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేసే విధంగా చర్యలు చేపడతామని టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ అన్నారు. పొదిలి శివాలయం మాజీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వ రావు టింబర్‌డిపో ఆవరణలో సోమవారం జరిగిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి హయాం లో 70శాతం పూర్తి చేసిన వెలుగొండ ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిందని అన్నారు. పొదిలిలో ప్రజలు త్రాగునీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయాన్ని తాము గుర్తించినట్లు చెప్పారు. అందుకే పొదిలి కేంద్రంగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించి ఇంటికి కులాయి ఏర్పాటు చేస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం సంక్షేమం పేరుతో అభివృద్ధిని పక్కన పడేసి ఇసుక, మద్యం మాఫియాతో రూ.కోట్లు డబ్బు అక్రమంగా సంపాదించారని అన్నారు. మార్కాపురం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకులు కాటూరి వెంకటనారాయణ బాబు, ఆవులూరి యలమంద, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఎస్‌కె రసూల్, బత్తుల వెంకటేష్ యాదవ్, యర్రముడి వెంకట్రావు, సోమయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజి

వైసిపి పాలనలో దళితుల దగా

ప్రజాశక్తి - సంతమాగులూరు

వైసిపి పాలనలో దళితులు మోసపోయారని టిడిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు పేర్కొన్నారు. దళితుల అభివృద్ధి, సంక్షేమం టిడిపితోనే సాధ్యమని పేర్కొన్నారు. సంతమాగులూరు, బండివారిపాలెం, గురిజేపల్లి, తంగేడుమల్లి, మిన్నేకల్లు గ్రామాల్లోని దళితుల కాలనీల్లో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు, ఎన్ఎస్ఎఫ్‌డిసి ద్వారా ఇన్నోవా కార్లు, రూ.20లక్షల వరకు సబ్సిడీ పొందినట్లు గుర్తు చేశారు. కానీ వైసిపి పాలనలో ఎస్సీల అభివృద్ధి సంక్షేమం, సబ్ ప్లాన్ నిధులు, అంబేద్కర్ విదేశీ విద్యను దూరం చేసిందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఓడించడమే ఏకైక మార్గమన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ నిధులు దారి మళ్లించి గడిచిన ఐదేళ్లలో ఎస్సీలకు చేసిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో మందా ఆమోస్, టి రాధాకృష్ణమూర్తి, అమర్తపూడి ఏసోబు, జిర్రా విజయ్ బాబు, రమేష్ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న టిడిపి దళిత నాయకులు

కందుల సమక్షంలో టిడిపిలో చేరిక



కందుల రామిరెడ్డి సమక్షంలో టిడిపిలో వైసిపి నేతల చేరిక

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

మండలంలో వివిధ గ్రామాలకు చెందిన వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరినట్లు నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి తెలిపారు. నాయుడుపల్లి ఎస్సీ పాలెం నుండి 20 కుటుంబాలు వైసిపిని వీడి ఆయన సమక్షంలో టిడిపిలో చేరారు. కోట్ల పౌల్ రాజు, తాంగిరాల మరియబాబు, కోట్ల యేసయ్య, కోట్ల చరణ్ తేజ, పరిశపోగు సుమన్, తంగిరాల సాల్మన్, కోట్ల కొండయ్య, కొమ్మసాని సాయికుమార్, కోట్ల కోటయ్య, తంగిరాల రవి, కోట్ల యాకోబు, దొండపాటి ఆవులయ్య, కోట్ల కోటేసు, పుప్పాల బాబు, కోట్ల దావీదు పాల్గొన్నారు.

మార్కాపురం : టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో వైసిపి జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు తడికమల్ల బాలసుబ్బారావు (బాలుడు) సోమవారం టిడిపిలో చేరారు. ఆయనకు టిడిపి కండువ మెడలో వేసి సాదరంగా ఆహ్వానించారు.



టిడిపిలో చేరిన వైసిపి నాయకులు తడికమల్ల



సిఎం సభకు తరలి వెళుతున్న కార్యకర్తలు

సిఎం సభకు తరలివెళ్లిన జనం

ప్రజాశక్తి - నగరం

ఈనెల 13న జరుగనున్న ఎన్నికల ప్రచారం నిమిత్తం సోమవారం రేపల్లె విచ్చేసిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బహిరంగ సభకు ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య ఆధ్వర్యంలో జనం భారీగా తరలి వెళ్లారు. రహదారులన్నీ వైసిపి జెండాలు చేతబట్టిన జనంతో నిండి పోయాయి. నినాదాలు చేసుకుంటూ సభకు వెళ్లారు. నగరం సెంటర్ నుండి స్వచ్ఛందంగా ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, ఆటోలు, కార్లలో తరలి వెళ్లారు. ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య జండా ఊపి ర్యాలి ప్రారంభించారు.



ఇంకొల్లులో ఇంటి వద్ద ఓటు వేస్తున్న వృద్ధురాలు

ఇంటి వద్దనే వృద్ధులకు ఓటు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ఎలక్షన్ కమిషన్ హోమ్ ఓటింగ్ అవకాశం కల్పించడంతో వృద్దులు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఇంకొల్లు గ్రామంలోని 243వ పోలింగ్ బూతు పరిధిలోని కట్ట నాగరత్తమ్మ అనే వృద్ధ ఓటరు ఇంటి వద్ద ఓటు నమోదు చేశారు. నడవలేని స్థితిలో ఉండటంతో ఓటు హక్కు ఇంటి వద్దనే కల్పించినట్లు తహశీల్దారు ఎం ప్రమీల తెలిపారు. హోమ్ ఓటింగ్ టీం బిఎల్ఓ సుజిత్ కుమార్, వివిధ పార్టీల ఏజెంట్లు పాల్గొన్నారు.



వైసిపిలో చేరిన డీలర్ కెవి నారాయణరెడ్డి

కృష్ణ చైతన్య సమక్షంలో వైసీపీలో చేరిక

ప్రజాశక్తి - మార్కాపురం

ఇటీవల వైసీపీని వీడి టిడిపిలో చేరిన 24వ వార్డు డీలరు కెవి నారాయణరెడ్డి తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి అన్న రాంబాబు తనయుడు కృష్ణ చైతన్య సమక్షంలో ఆయన అనుచరులతో సోమవారం తిరిగి వైసీపీలో చేరారు.



ఇంటింటికి తిరిగి కౌన్సిలర్ షేక్ సలీం ప్రచారం

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - మార్కాపురం

పట్టణంలోని 20వ వార్డులో ఇంటింటికి తిరిగి కౌన్సిలర్ షేక్ సలీం వైసిపిని గెలిపించాలని కోరారు. వైసిపి అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరించారు. ఎంఎల్ఎగా అన్నా రాంబాబు, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర రెడ్డికి ఓటేయాలని నమూనా ఇవిఎం ద్వారా వివరించారు.



సార్వత్రిక సమరం





ఎన్నికల ప్రచారంలో వైసీపీ నాయకులు

అశోక్ బాబు గెలుపు కోసం ప్రచారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వైసిపి అభ్యర్థి వరికూటి అశోక్ బాబు గెలుపును కోరుతూ భారీ ప్రచార ప్రదర్శన సోమవారం నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. ఈనెల 13న జరుగునున్న ఎన్నికల్లో ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వరికూటి అశోక్ బాబు, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. ఇంటింటికి తిరిగి వైసిపి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కొనసాగడానికి మరోసారి జగన్మోహన్ రెడ్డిని సిఎంగా గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ధారా రవికిరణ్మయి, ఎంపీటీసీ కౌతరపు పద్మావతి, గద్దె సుశీల, నాయకులు చెన్నయ్య, కుందేటి రమేష్, అబ్దుల్లా, భూషణ్‌రావు, రెహమాన్, మద్దుల గిరి, పసుపులేటి శివరాం ప్రసాద్ పాల్గొన్నారు.



ఓటర్లతో మాట్లాడుతున్న ఆనందబాబు

ఆనందబాబు విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - వేమూరు

చుండూరు, భట్టిప్రోలు మండలాల్లో టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు విస్తృతంగా సోమవారం ప్రచారం చేశారు. చుండూరు మండలం వలివేరు, నడిగడ్డపాలెం, వేటపాలెం గ్రామాల్లో మధ్యాహ్నం వరకు ప్రచారం చేశారు. భట్టిప్రోలులో సాయంత్రం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా తనను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి టి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. వైసిపి పాలనలో ఎలాంటి అభివృద్ధి లేదని, అరాచక పాలన కొనసాగిందని అన్నారు. అరాచక వైసిపి పాలనను అంతం చేసేందుకు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. నిలిచిపోయిన అభివృద్ధి, సంక్షేమం కొనసాగడానికి చంద్రబాబును ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమంలో చుండూరు, భట్టిప్రోలు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో వైస్ చైర్మన్ ఇస్మాయిల్

మంచిని గెలిపించండి

ప్రజాశక్తి - మార్కాపురం

మంచి వ్యక్తిగా పేరు గడించిన వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి అన్న వెంకట రాంబాబును గెలిపించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ ఓటర్లను కోరారు. పట్టణంలోని 16 వార్డులో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాంబాబు సాయం చేసే వ్యక్తే కానీ దోపిడీ చేసే వ్యక్తి కాదని చెప్పారు. ఎంఎల్ఎగా అన్న రాంబాబు, ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దారువేముల

టిడిపి ప్రభుత్వంలోనే దళితుల సంక్షేమం

ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ పట్టణంలోని 3వ వార్డులో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. ఈనెల 13న జరుగనున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం దళితులకు అన్యాయం చేసిందని అన్నారు. రాష్ట్రంలో అసాంఘిక శక్తులు వైసిపి మూకలు దళితులపై దాడులు చేస్తున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని అన్నారు. ఐదేళ్లలో 6వేలకుపైగా దాడులు జరిగియాని అన్నారు. 158 మందిని హత్య చేశారని అన్నారు. 27 సంక్షేమ పథకాలను రద్దు చేశారని అన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని నిలిపివేశారని గుర్తు చేశారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గంలోనే నాగమ్మ అనే




అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

మహిళపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించలేక పోయారని పేర్కొన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకం ద్వారా ఎస్సీ పేద విద్యార్థులను విదేశాల్లో గొప్ప గొప్ప చదువులు చదివించిన ఘనత టిడిపి ప్రభుత్వానిదేనని అన్నారు. చంద్రబాబు పాలనలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చి ఆర్థికంగా ఎదగడానికి సహాయం చేసినట్లు తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం ద్వారా ఎస్సీ విద్యార్థులకు కార్పొరేట్ విద్యను ఉచితంగా అందించామని అన్నారు. ఎస్సీలకు ఉద్యోగ పదోన్నతుల్లో రిజర్వేషన్ అమలు చేశామని అన్నారు. ఎస్సీలకి భూమి కొనుగోలు పథకం ద్వారా 2386 ఎకరాల భూమి ఇప్పించిన ఘనత చంద్రబాబుదేనని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయడానికి సత్వర న్యాయం చేయడానికి జిల్లాకొక మొబైల్ కోర్టు ఏర్పాటు చేశారని అన్నారు. దేశ చరిత్రలోనే మొదటిసారి ఎస్సీ రైతులకు 90శాతం సబ్సిడీని టిడిపినే ప్రవేశపెట్టిందని అన్నారు. ఎస్సీ పేద విద్యార్థులకు నూరు శాతం ఫీజు రియంబర్స్‌మెంట్ జిఓ ఎంఎస్ నెం90 సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా ఎస్సీ పేద విద్యార్థులకు చంద్రబాబు చేసిన మేలని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తండ్రీకొడుకుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - పొదిలి



ఎన్నికల ప్రచారంలో అన్నా రాంబాబు

ఎన్నికల తేదీ దగ్గర పడుతుండటంతో రాజకీయ నాయకుల ఎన్నికల ప్రచారం మరింత ముమ్మరం చేశారు. మార్కాపురం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు మండలంలోని దాసర్లపల్లిలో ఎపిఐఐసి చైర్మన్, మాజీ ఎంఎల్ఎ జంకె వెంకటరెడ్డితో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మార్కాపురం ఎంఎల్ఎగా తనను గెలిపించాలని కోరారు. అన్న రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య మండలంలోని నందిపాలెం గ్రామంలో ఇంటింట ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి ఒక్కరూ వైసీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మర్రిపూడి ఎంపీపీ వాక వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి సాయి రాజేశ్వరరావు, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, పొదిలి నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాసులు, పేరం సుభాష్ చంద్రబోస్ రెడ్డి, శ్రావణి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాగుంట చందన ప్రచారం

ప్రజాశక్తి - పొదిలి



ప్రచారంలో మాగుంట చందనరెడ్డి, యేరువ లక్ష్మి

టిడిపి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కోడలు మాగుంట చందనా రెడ్డి, మార్కాపురం ఎంఎల్ఎ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సోదరి యేరువ లక్ష్మీ పట్టణంలోని 9వ వార్డులో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, ఒంగోలు ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కాటూరి వెంకట్ నారాయణ బాబు, మీగడ ఓబులురెడ్డి, పోపూరి నరేష్ పాల్గొన్నారు.

ఊపందుకున్న నరేంద్ర వర్మ ప్రచారం

ప్రజాశక్తి - బాపట్ల



ఎన్నికల ప్రచారంలో నరేంద్రవర్మ

ఎన్నికల సమయం దగ్గర పడేకొద్దీ టిడిపి ప్రచారం మరింత ఊపందుకుంది. గతంలో నాలుగు సార్లు ఓడిపోయిన టిడిపి ఈ సారి ఎలాగైనా భారీ మెజారిటీతో విజయం సాధించాలనే పట్టుదలతో తమదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ పట్టణంలోని 34, 29, 28, 27వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రత్యర్థులపై విమర్శలు చేయకుండా ప్రజాప్రయోజన రాజకీయాలే ముఖ్యమని అన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, పారదర్శక పాలనే లక్ష్యంగా, బాపట్లను ప్రగతి మార్గంలో నడిపించేందుకు తానేం చేస్తానో చెప్తూ వినూత్న ప్రచారం చేశారు. పారిశ్రామిక వేత్తగా, వ్యాపార వేత్తగా, సామాజిక కార్యకర్తగా అనుబంధం కలిగిన వ్యక్తిగా, వివిధ సేవా కార్యక్రమాలతో పదేళ్లుగా ప్రజల మధ్యనే ఉంటూ తాను చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో నరాలశెట్టి ప్రకాశరావు, నామన వెంకట శివన్నారాయణ, తోట నారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి : సిపిఎం

ప్రజాశక్తి - సంతమాగులూరు



ప్రచారంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాస్వామ్యం, లౌకితత్వం, రాజ్యాంగం మౌలిక సూత్రాలను కాపాడుకోవాలంటే కేంద్రంలో బిజెపిని ఓడించాలని, ఇండియా వేదిక పార్టీలను బలపరచాలని సిపిఎం ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య తెలిపారు. మండలంలోని పుట్టావారిపాలెం అడ్డరోడ్డు జంక్షన్‌లో ప్రజల ఏజెండా కరపత్రాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల మోడీ పాలనలో ప్రజల మీద విపరీతమైన భారాలు వేశారని అన్నారు. మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి అధికారం కాపాడుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగ మౌలిక విలువలైన లౌకికత్వం, ప్రజాస్వామ్యం, పెడరిలిజం విధానాన్ని కాలరాసే పద్ధతుల్లో మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. బిజెపి విధానాలకు పత్యామ్నయంగా దేశవ్యాప్తంగా వామపక్షాలు, కాంగ్రెస్, ఇతర అనేక పార్టీలు ఇండియా వేదికగా ఏర్పడ్డాయని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా వేదికలో భాగమైన కాంగ్రెస్ అభ్యర్థులకు తమ ఓట్లు వేయాలని కోరారు. రాష్ట్రంలో వైసీపీ, టిడిపి, జనసేన పార్టీలు ప్రత్యంక్షగా, పరోక్షంగా బిజెపితో పొత్తు పెట్టుకుని రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేస్తున్నాయని అన్నారు. అలాంటి వైసీపీ, టిడిపి, జనసేన, బిజెపిలను ఓడించాలని కోరారు. కాంగ్రెస్, వామపక్ష అభ్యర్థుల్ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే భవిష్యత్తులో ప్రజాస్వామ్యానికి అర్థం లేకుండా పోతుందని అన్నారు. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. అద్దంకి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అడుసుమల్లి కిషోర్, ఎంపీ అభ్యర్థి జెడి శీలంను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, రావులపల్లి వీరయ్య, పూండ్ల ఆనందరావు, ఆంజనేయులు, ఇండియా వేదిక నాయకులు ఓర్సు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న వరికూటి వరలక్ష్మి

వరికూటి వరలక్ష్మి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెద్దపులివర్రు గ్రామంలో వైసీపీ ఎంఎల్ఎ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు సతీమణి వరికుటి వరలక్ష్మి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో మహిళలను కలిసి వైసిపిని గెలిపించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలు చర్చించారు. గత ఐదు నెలలుగా అమృతలూరు మండలం కూచిపూడిలో నివాసం ఉంటూ నిత్యం ప్రజల్లో తిరుగుతూ సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎన్నికల్లో గెలిపించి ప్రజాసేవ చేసుకొనే అవకాశం కల్పించాలని కోరారు. వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి వరికుట్టి అశోక్ బాబు, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగడానికి జగన్మోహన్ రెడ్డిని సిఎంగా మరోసారి గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డివి లలిత కుమారి, నాయకులు మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



సార్వత్రిక సమరం





ఇంటింటి ప్రచారంలో మాగుంట కుటుంబ సభ్యులు

25వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలు నగరం 25వ డివిజన్‌లో మాగుంట కుటుంబ సభ్యులు, దామచర్ల కుటుంబ సభ్యులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్నికలలో ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఒంగోలు పార్లమెంట్, నియోజకవర్గ అభివృద్ధికి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, దామచర్ల జనార్ధనరావు విశేష కృషి చేసినట్లు తెలిపారు. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థిగా దామచర్ల జనార్ధనరావును గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరదళ్ళు సురేఖ, శశికళ, చెల్లెలు వాణి, సంధ్య, మేనకోడలు కీర్తి పాల్గొన్నారు. ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు అక్క మాధవి, కుమార్తె అనిషా లక్ష్మి, మరదలు డాక్టర్ హిమ బిందు, కోడలు, ఆత్మకూరి బ్రహ్మయ్య, సాయి రామ్, తెలుగుదేశం, జనసేన, బిజెపి మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే స్వామి సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం మూలగుంట పాడు ఎస్‌టి కాలనీకి చెందిన 30 కుటుంబాల వారు టిడిపి కూటమి కొండపి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో సోమవారం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంటో టిడిపి న్యాయవాదులు సంఘం జిల్లా అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, మాజీ ఎంపిటిసి కిచ్చేంశెట్టి బసవయ్య, మాజీ వార్డు సభ్యులు వర్మ, నరాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



టిడిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే స్వామి

ఆదరిస్తే.. అభివృద్ధి చేస్తా

టిడిపి సంతనూతలపాడు అభ్యర్థి విజయకుమార్

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

తనను ఆదరిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని టిడిపి సంతనూతల పాడు నియోజక వర్గ అభ్యర్థి బిఎన్. విజయకుమార్ తెలిపారు. మండల కేంద్రమైన నాగులుప్పల పాడులో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. టిడిపితోనే రాష్ట్రాభివద్ధి సాధ్యమని తెలిపారు. పరిశ్రమలు రావడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. అరాచక పాలన సాగిస్తున్న వైసిపిని తరిమికొట్టేందుకు ప్రతి కార్యకర్త సైనికులా పని చేయాలన్నారు సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, టిడిపి బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి టి.కష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యామని బాల, మాజీ ఎంపిపి ముప్పవరపు వీరయ్య చౌదరి. వైసిపి మండల అధ్యక్షుడు తేళ్ల మనోజ్ కుమార్ , జనసేన మండల పార్టీ అధ్యక్షుడు భూపతి మురళి , మండల మహిళా అధ్యక్షురాలు ఝాన్సీ , మారెళ్ళ వెంకట శేషయ్య, దివి పున్నారావు, మండల సెక్రటరీ కాకర్ల లక్ష్మి వరప్రసాద్, గుమ్మడి సాయిబాబు, షేక్ ఖజావలి, మారెళ్ళ కిరణ్, చుండూరి నాగేశ్వరావు,ఉన్నం వెంకట్రావు, కొణిజేటి ధనుష్, ఉప్పుటూరు హరినాథ్, కల్లూరు రవి, సాయి, ఆంజనేయులు , పెద్ద సుబ్బయ్య, గిరి, దుడ్డు వెంకటరావు , గుంపుల సుబ్బారావు, విజయ్ , టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న బిఎన్. విజయకుమార్

సంతనూతలపాడు : గెలిచినా ఓడినా గత 15 సంవత్సరాలుగా ప్రజల మధ్యనే ఉన్నానని, ఈ సారైనా తనను ఆదరించాలని టిడిపి కూటమి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి బిఎన్. విజయకుమార్ కోరారు. మండల పరిధిలోని చంద్రపాలెం, బొడ్డు వారిపాలెంలో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎల్లప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో అన్ని అంశాలపై తనకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తనకు అవకాశమిచ్చి గెలిపిస్తే గ్రామాల అభివద్ధికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా తనను, టిడిపి బాపట్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యామిని బాల, టిడిపి మంబల అధ్యక్ష కార్యదర్శులు మద్దినేని హరిబాబు, టి. నరసింహారావు, జిల్లా నాయకులు బొమ్మినేని రామాంజనేయులు, మాజీ జడ్‌పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, మాజీ సర్పంచి బొడ్డు వెంకటేశ్వర్లు రావుల సుబ్బారావు , టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




వైసిపిలో చేరిన వారితో మంత్రి సురేష్

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ పట్టణానికి చెందిన ఎస్‌కె.జిలాని, కె.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 20 కుటుంబాల వారు వైసిపిలో చేరారు. శింగరాయకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి, వైసిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సమక్షంలో సోమవారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పథకాలను అమలు చేసి కుల మత వర్గ, రాజకీయాలకూ అతీతంగా అర్హులందరికీ పథకాలు అందేలా కృషి చేసినట్లు తెలిపారు. . సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. పార్టీలో చేసిన వారిలో సిహెచ్.వినోద్, పి.దినేష్, కె.మధు, జె.మదనమోహన్, పి.సన్నీ, టి.రమణ, కె.ఆనంద్, కె.దుర్గా, కళ్యాణ్, స్టీఫెన్, రాంబాబు, పి.అభిలాష్, పవన్, శేషయ్య, వెంకటేశ్వర్లు, ఎం.భాస్కర్. కె.కాశిజి, చైతన్య, కె.వంశీ, నజీర్ అలీ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు షేక్ పటేల్, వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యనమల మాధవి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొండపి : మండల పరిధిలోని పెరిదేపి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి గంటెనపల్లి కోటయ్య, ఈశ్వరమ్మ,ఆదిలక్ష్మి, వెంకటేశ్వర్లు వైసిపిలో చేరారు. పురపాలక పట్టణ అభివద్ధి శాఖ మంత్రి, వైసిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సమక్షంలో సోమవారం వారు పార్టీలో చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మారెడ్డి అరుణ వెంకటాద్రి, చింతల గ్రానైట్‌అధినేత చింతల వెంకటేశ్వర్లు, దివి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు విజయరామరాజు, వేముల రమేష్ , ముప్పవరం నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



టిడిపిలో చేరిన వారితో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -కనిగిరి

మండల పరిధిలోని చల్లగిరగల గ్రామానికి చెందిన 23 కుటుంబాల వారు టిడిపి కనిగిరి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో సోమవారం పార్టీలో చేశారు. డాక్టర్ ఉగ్ర వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుడిలా కషిచేసి టిడిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి, నాయకులు షేక్ ఫిరోజ్, ముచ్చుమారి చెంచి రెడ్డి, బుల్ల బాలబాబు తదితరులు పాల్గొన్నారు.


హనుమంతునిపాడు : మండల పరిధిలోని వాలిచర్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి కత్తిలాజర్, మరో 11 కుటుంబాల వారు టిడిపి కూటమి కనిగిరి నియోజక అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేశారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు బాలనారాయణ, మల్లెల వెంకటరెడ్డి, మల్లెబోయిన గంగరాజు యాదవ్, మల్లెల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, కుందరు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా

కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి- వెలిగండ్ల

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధ్యమని కాంగ్రెస్‌పార్టీ కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవరపల్లి సుబ్బారెడ్డి తెలిపారు. వెలిగండ్ల మండలంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు దారా దత్తం చేసి దేశాన్ని అధోగతి పాలు చేసినట్లు విమర్శించారు. వైసిపి, ఇతర పార్టీలు రాష్ట్రాన్ని దివాళా తీయించినట్లు తెలిపారు. కనిగిరి నియోజకవర్గం అభివద్ధి చెందాలన్నా, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల జీవితాల్లో వెలుగులు నింపాలన్న అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. వైసిపి, టిడిపి నాయకులు నియోజకవర్గ అభివద్ధిని విస్మరించి తమ స్వప్రయోజనాలు చూసుకున్నారని విమర్శించారు. ఎక్కడకు వెళ్లినా ప్రజలు కనీస సౌకర్యాలు లేక అల్లాడుతున్నామని తమ దష్టికి తెస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జుల బాలిరెడ్డి, రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి, సిపిఐ కనిగిరి నియోజక వర్గ కార్యదర్శి రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకయ్య, షేక్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దేవరపల్లి సుబ్బారెడ్డి

సిఎస్ పురంరూరల్ : ఇండియా వేదికతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఇండియా వేదిక కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవరపల్లి సుబ్బారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని సిఎస్ పురం, ఆదిఆంధ్రేయ కాలనీ, ఉప్పలపాడు, నల్లమడుగుల, శీలంవారిపల్లి, కోవిలంపాడు, కంభంపాడు గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధి కోసం హస్తం గుర్తు పై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఇండియా వేదిక ఒంగోలు ఎంపీ అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఇండియా వేదిక అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షల మేర రుణమాఫీ చేస్తామన్నారు. రాష్ట్రానికి 10 సంవత్సరాలు ప్రత్యేక హోదా, ఇళ్ళు లేనివారికి రూ.5 లక్షలతో గృహ నిర్మాణం చేపడతామన్నారు. ఉపాధి కూలీలకు రూ.400 కనీస వేతనం, వద్ధులకు, వితంతువులకు 4 వేల పింఛను, వికలాంగులకు రూ.6 వేల పెన్షను ఇస్తామన్నారు. కనిగిరి నియోజక వర్గానికి మంజూరైన ట్రిబుల్ ఐటి కాలేజీ, నిమ్జ్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కె. వీరారెడ్డి, సిపిఐ కనిగిరి నియోజక వర్గ కార్యదర్శి రామారావు, ఎఐటియుసి నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పెదమస్తాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ హాజరత్, నాయకులు అంకయ్య, బాషా పాల్గొన్నారు.

మల్లవరంలో రాంబాబు ప్రచారం

ప్రజాశక్తి - పొదిలి

మే 13న జరుగనున్న ఎన్నికల్లో ఎంఎల్‌ఎగా అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరుతూ వైసీపీ మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి స్వగ్రామం మల్లవరంలో సోమవారం ప్రచారం నిర్వహించారు.



ప్రచారంలో అన్న రాంబాబు



కాంగ్రెస్‌లో చేరిన యువకులతో అంజి బాబు

అంజిబాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాశక్తి - బాపట్ల

కాంగ్రెస్ ఎంఎల్‌ఎ అభ్యర్థి గంటా అంజిబాబు సమక్షంలో మండలంలోని మరుప్రోలు వారిపాలెంకు చెందిన యువకులు కాంగ్రెస్‌లో సోమవారం చేరారు. కార్యక్రమంలో సుబ్బారావు, దాసు, బాబురావు, మేరుగ మరియదాసు, కట్టా సందీప్ పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన టిడిపి సర్పంచి సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - బాపట్ల

కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం పంచాయతీ సర్పంచి టిడిపి నాయకులు మాడా సుబ్రహ్మణ్యం సోమవారం ఎంఎల్‌ఎ అభ్యర్థి కోన రఘుపతి సమక్షంలో వైసిపి కండువా కప్పుకున్నారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి హవా కొనసాగుతున్న రోజుల్లో వైసిపికి ఎదురు నిలబడి మాడా సుబ్రహ్మణ్యం నల్లమోతువారిపాలెం పంచాయతీ సర్పంచిగా గెలిచారు. అప్పటి నుండి స్వచ్ఛందంగా టిడిపి నాయకుడిగా కొనసాగుతూ గ్రామంలో వైసీపీ నాయకులను వ్యతిరేకిస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టారు. చంద్రబాబు అరెస్టు సమయంలో చంద్రబాబుకు మద్దతుగా జైలు నుండి బయటకు రావాలని నిరాహార దీక్ష చేశారు. అప్పట్లో పోలీసులు దీక్షను భగ్నం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడ్డాక కనిపించని ఆయన ఆకస్మాత్తుగా వైసీపీలో చేరడం చర్చనీయాంశమైంది. అయితే గ్రామంలో సుబ్రహ్మణ్యంకు పంచాయతీ ఎన్నికల్లో ప్రత్యర్థి వర్గమైన కుంటా రత్నబాబు ఇటీవల తమ వర్గీయులతో టిడిపిలో చేరారు. గ్రామంలో రాజకీయంగా తన ఉనికిని కాపాడుకునేందుకు ఆయన వైసిపి పంచన చేరారని చర్చ జరుగుతోంది. కోన రఘుపతి ఇంటివద్ద జరిగిన చేరికలో ఎఎంసి చైర్మన్ సీతారామిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ఎల్లావుల ఏడుకొండలు, పేరాల సురేష్ పాల్గొన్నారు.



కోన రఘుపతి సమక్షంలో వైసిపిలో చేరిన సుబ్రహ్మణ్యం

హత్య కేసులో నిందితులకు యావజ్జీవ శిక్ష

ప్రజాశక్తి - పర్చూరు

వివాహేతర సంబంధం నేపథ్యంలో జరిగిన హత్య కేసులో నింధితలకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఒంగోలు పీడీజే కోర్టు న్యాయమూర్తి ఎ భారతి తీర్పు వెలువడించారు. నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పోలీసు అధికారులు, కోర్టు మానిటరింగ్ సిబ్బందిని ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు. మండలంలోని చెరుకూరుకు చెందిన నవాబు గోపి నాగరాజు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. గ్రామానికి చెందిన ఆరుద్ర సాంబశివరావు, హతుని భార్య నవాబు శివతో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు తెలిసి గ్రామ పెద్దలు ముద్దాయిలను మందలించారు. అప్పటి నుండి సాంబశివరావు హతుడు సురేష్‌పై కక్ష పెంచుకున్నాడు. ఎలాగైనా అతనిని చంపాలని 2015ఫిబ్రవరి 2న రాత్రి 9గంటలకు చెరుకూరు గ్రామంలోని ఎన్టీఆర్ సెంటర్ వద్ద నడిచి వెళ్తున్న హతుడిని వెనుక నుండి కత్తితో దాడిచేసి తలపైన, గొంతుపైన నరకగా అక్కడికక్కడే మృతి చెందినాడు. ఈ ఘటనపై మృతుడు సురేష్ సోదరుడు నవాబు గోపి నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ మాధవరావు కేసు నమోదు చేశారు. అప్పటి ఇంకొల్లు సిఐ ఎం శ్రీనివాసరావు దర్యాప్తు అధికారిగా వ్యవహరించారు. సాక్షుల వాంగ్మూలం నమోదు చేశారు. భౌతిక సాక్ష్యాల ఆధారంగా నిందితులు నేరం చేసినారని నిరూపించి అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. నిపుణుల నివేదికలను, భౌతిక సాక్ష్యాధారాలను ఒకదానితో ఒకటి సరిపోల్చుకొని సంబంధిత న్యాయస్థానంలో ముద్దాయిలపై అభియోగ పత్రం దాఖలు చేశారు. ఒంగోలు పీడీజే కోర్టులో విచారణకు రావడంతో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు మార్టూరు సిఐ సి సీతారామయ్య కేసు ట్రైల్‌ను పర్యవేక్షించారు. పర్చూరు ఎస్ఐ ఎస్ రమేష్, కోర్టు కానిస్టేబుల్ కిరణ్ కుమార్ సాక్షులు భయం లేకుండా నిర్భయంగా కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చారు. కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు సరైన సమయంలో సాక్షులను న్యాయమూర్తి ఎదుట హాజరు పర్చారు. కోర్టు పిపి ఎన్ వసుంధర సరైన రీతిలో వాదనలు వినిపించారు. న్యాయమూర్తి ఎ భారతి ఇద్దరు ముద్దాయిలకు యావజ్జీవ కారాగార జైలు శిక్ష, రూ.5వేల జరిమానా విధిస్తూ మే 6న సోమవారం తీర్పు విలువరించినారు. హత్య కేసులో నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష పడే విధంగా కృషిచేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని, కోర్ట్ మానిటరింగ్ సిబ్బందిని, పీపీని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించినారు.

వైసిపి సంక్షేమం... టిడిపి అభివృద్ధి మంత్రం

పట్టు కోసం టిడిపి, వైసిపి అభ్యర్థుల ఎన్నికల ఎత్తులు

ప్రజాశక్తి - పొదిలి

ప్రస్తుత ఎన్నికలు ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. సిద్ధం అని వైసిపి అంటే సంసిద్ధం అంటూ టిడిపి ప్రచార అస్త్రాలు సంధిస్తున్నారు. వైసిపి సంక్షేమంపై ప్రచారం చేస్తుండగా టిడిపి, జనసేన మాత్రం రాష్ట్ర అభివృద్ధి, అధికార వైసిపి అవినీతి, అక్రమాలను ఎండగడుతుంది. వెనుకబడిన ప్రకాశం జిల్లాలో నేడు అభివృద్ధి, సంక్షేమం రెండు అంశాలు ప్రధాన అస్త్రాలుగా మారాయి. గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల్లో వెనుకబడిన ప్రాంతాలుగా ఉన్న ఒంగోలు, కందుకూరు, మార్కాపురం రెవెన్యూ డివిజన్లను ప్రకాశం జిల్లాగా ఏర్పాటు చేసినప్పటికీ నేటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. ప్రకాశంలో సాగు, తాగు త్రాగునీటికి దోహదపడే పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం దశాబ్దాలుగా ఇక్కడ ప్రజలను వెక్కిరిస్తోంది. 1996లో అప్పటి టిడిపి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవరకు ఈ ప్రాజెక్టు ప్రధాన పార్టీలకు ఓట్లు కురిపించేదిగా మారింది. 2004లో అధికారంకు వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టు పనులు పరిగెత్తించారు. 2009లో ఆయన మరణాంతరం పనులు నిలిచిపోయాయి. రాష్ట్ర విభజన అనం తరం అధికారానికి వచ్చిన టిడిపి వెలుగొండపై ఉదాశీనంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు అనుసంధానం ద్వారా ఎత్తి పోతల పథకాలు నిర్మాణం చేసినప్పటికీ గ్రాఫిక్స్ సంస్కృతితో టిడిపి అబాసుపాలైంది. విడిపోయిన రాష్ట్రంలో రాజన్న రాజ్యం తెస్తానంటూ వైసిపి అధినేత జగన్ భారీ పాదయాత్ర చేశారు. చంద్రబాబు పథకాలు, రైతుల రుణమాఫీ అవస్థలు, ప్రభుత్వ వ్యతిరేకత కలిసి డాక్టర్ వైఎస్ఆర్ తనయుడిగా ప్రజలు జగన్ వైపు మొగ్గు చూపారు. 2019ఎన్నికల్లో 151 సీట్లు రావడంతో టిడిపి కంగుతుంది. భారీ విజయాన్ని సాధించిన జగన్ మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో సంక్షేమంతోపాటు జిల్లాల పునర్విభజన చేశారు. పరిపాలన సౌలభ్యం లక్ష్యంగా జిల్లాలు ఏర్పాటు చేయకుండా పార్ల మెంట్ నియోజకవర్గాల వారీగా చేసిన పునర్విభజన చేసింది. మార్కాపురం జిల్లా ఏర్పాటుకు వైసిపి ప్రభుత్వం నిరాకరించింది. గిద్దలూరు, యర్రగొండపాలెం, కనిగిరి నుంచి ఒంగోలుకు వెళ్లడం ఎంత కష్టమో ప్రతిపక్షాలు, ప్రజలు వివరించారు. సంక్షేమం పేరుతో జగన్ అభివృద్ధికి ప్రాధాన్యత తగ్గించారు. వెలుగొండ వంటి కీలక ప్రాజెక్టుల నిర్మాణాలను అటకెక్కించారు. రాష్ట్ర విభజన తర్వాత పదేళ్లలో ప్రకాశం జిల్లాలో అభివృద్ధిలో ఏమాత్రం పురోగతి లేదు. టిడిపి, వైసిపి రెండు పార్టీలు ప్రకాశం జిల్లాపై సవతి ప్రేమ ప్రదర్శించారే తప్ప వెలుగొండ పూర్తికి కంకణ బద్దులు కాలేదు. అధికార వైసిపికి ప్రభుత్వ వ్యతిరేకతతోపాటు అభివృద్ధి అంశం కీలకంగా మారింది. దశాబ్దాలుగా వెనుక బడిన ఈ ప్రాంతానికి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడంలో వాయిదాల పద్ధతి అనుసరిస్తూ జగన్ నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలు ఉన్నాయి. అసంపూర్తిగా ప్రాజెక్టును ప్రారంభించి నీళ్లు రాని ప్రాజెక్టును జాతికి అంకితం చేశానని జగన్ హడావుడి ప్రచారం చేసుకుంటున్నారు. దీనికి తోడు మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు అంశం కీలకంగా మారింది. 1972లో జిల్లాల విభజనతో అభాసు పాలైన ప్రకాశం జిల్లా జగన్ హయాంలో మరోసారి అభివృద్ధికి నోచుకోలేదని ఆలోచిస్తున్నారు. జిల్లాలో కీలక అంశంగా వెలుగొండను తీసుకున్న టిడిపి వాటిని ముందు పెట్టి ఎన్నికల ప్రచారం చేస్తుంది. అధికార వైసిపి జగన్ సంక్షేమ పథకాలను వల్లె వేస్తూ ప్రచారం చేస్తున్నారు. మార్కాపురం జిల్లా, వెలిగొండ అంశాలనే టిడిపి ప్రధాన ప్రచార అస్త్రాలుగా ఎంచుకుంది. ఈ పరిస్థితుల్లో పశ్చిమ ప్రాంత ప్రజల సంక్షేమానికి ఓటు వేస్తారా? అభివృద్ధి బాటపడతారా? అనేది వేచి చూడాల్సి ఉంది.



అసంపూర్తి ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన సిఎం (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి
మంగళవారం 7 మే 2024

ట్యాంకర్ వస్తేనే నీళ్లు.. లేకుంటే కన్నీళ్లే..

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాల ఎస్సీపాలెంలో ట్యాంకర్ వస్తేనే నీళ్లు. లేకుంటే కన్నీళ్లే అన్న చందంగా మారింది. ముఖ్యంగా ఆ కాలనీ దళితులు నీళ్ల కోసం పలు అగచాట్లు పడుతున్నారు. ఆ గ్రామంలోని ఎస్సీ కాలనీలో 210 గృహాలున్నాయి. 1,250 మంది జనాభా నివసిస్తున్నారు. ఉన్న నాలుగు డీప్‌బోర్లు ఒట్టిపోయాయి. ప్రతిరోజూ కేవలం ఐదు ట్యాంకర్ల ద్వారా ఆ కాలనీకి నీళ్ల సరఫరా చేస్తున్నారు. అయితే ఆ నీళ్ల ఏ మూలకూ సరిపోవడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. దీనికి తోడు ట్యాంకర్ల కోసం ఖాళీ బిందెలతో ఇళ్ల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తోందని మహిళలు వాపోతున్నారు. ఒక్కోరోజు

గుర్రపుశాల ఎస్సీ పాలెంలో నీటి కష్టాలు



ట్యాంకర్ దగ్గర నీళ్లు పట్టుకుంటున్న దృశ్యం

ట్యాంకర్ రాకపోతే ఆ రోజు నీళ్ల కోసం సుదూర ప్రాంతంలో ఉన్న పొలాల బాట పట్టాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సైకిళ్లపై బిందెలు పెట్టుకొని పొలాలకు వెళ్లి త్రీఫేజ్ కరెంట్ వచ్చిందాకా పడిగాపులు కాసి నీళ్ల తెచ్చుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో కొందరు వలసలు పోయి ఉన్నారని, ఇప్పుడే నీటి కష్టాలు ఇలా ఉన్నాయని, వలసలకు వెళ్లిన వాళ్లు ఇళ్లకు వస్తే ఇంకా ఇబ్బందులు తప్పవని మదన పడుతున్నారు. పశువులు ఉన్న వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. కాలనీ వాసుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని వర్షాలు కురిసి, భూగర్భ జలాలు పెరిగి డీప్‌బోర్లు పని చేసే వరకు ప్రతిరోజూ పది ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.



తల్లులకు చీరలు అందజేస్తున్న డాక్టర్ సంధ్య

ఆడపిల్లల్ని కన్న..
తల్లులకు చీర బహుమతిగా..

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలులోని మాతా శిశువైద్యశాలలో ఆడపిల్లల్ని కన్న తల్లులకు దాతల సహకారంతో చీరలను బహుమతిగా అందజేశారు. ఈ చీరలను తల్లులకు హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య, దాత తూము రమణారెడ్డి పేరెంట్స్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ సతీష్ మాట్లాడుతూ తూము రమణారెడ్డి సహకారంతో సోమవారం 14 మందికి చీరలు పంపిణీ చేశామని, మరో 16 మందికి పంపిణీ చేయాల్సి ఉందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఉషాబాల, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ దివ్య, డాక్టర్ రసూల్, హెడ్ సిస్టర్ కమలాకుమారి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా, కుమారుడు గూడూరి అజిత్

రాక్షస పాలన అంతమే ధ్యేయం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్రంలో రాక్షస పాలన అంతమే టిడిపి కూటమి ధ్యేయమని టిడిపి యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా, కుమారుడు గూడూరి అజిత్ అన్నారు. సోమవారం మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికలలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. పిల్లలకు మంచి ఉద్యోగాలు వస్తాయని, మహిళలకు రక్షణ ఉంటుందని, రాజధాని పూర్తి అవుతుందని తెలిపారు. మే 13న జరగబోయే ఎన్నికలలో కూటమి అభ్యర్థులైన తన తండ్రి గూడూరి ఎరిక్షన్‌బాబును ఎమ్మెల్యేగా, మాగుంట శ్రీనివాసులురెడ్డిని ఎంపిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు మంత్రూ నాయక్, వేగినాటి శ్రీనివాస్, చేదూరి కిశోర్, అడుసుమల్లి రామచంద్రమయ్య, మత్తులూరి మల్లికార్జున, ఓర్సు వెంకటేశ్వర్లు, కైపు వెంకటరెడ్డి, షేక్ సలీం తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఈదా సుధాకర్‌రెడ్డి, బూదాల అజితారావు

స్థానిక అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

తాము లోకల్ నాయకులమని, తమను గెలిపిస్తే అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల అజితారావు అన్నారు. సోమవారం వారు మండలంలోని చిన్నగుడిపాడు, రామచంద్రకోట, కటకానిపల్లి, అగ్రహారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిన్నగుడిపాడులో మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రమణమ్మ ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపించారు. హారతులిచ్చారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ వైసీపీ, టిడిపిలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఎన్నికల సమయంలో మాత్రం ప్రజల వద్దకు వచ్చి మాయమాటలు చెప్పి ఓట్లు అడుగుతున్నారని ఆరోపించారు. అటువంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని చెప్పారు. ఆ రెండు పార్టీలు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా కేవలం కార్యకర్తలు బాగు పడేందుకు మాత్రమే పాలన సాగించారని ఆరోపించారు. స్థానికులమైన తమకు అవకాశం కల్పించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజయ్య యాదవ్, జబ్బార్, జంగిలి వెంకటేశ్వర్లు, ప్రకాష్, సిపిఎం నాయకులు దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విజయకుమార్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

విజయకుమార్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని మంగమూరులో నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్‌కు ఆదివారం రాత్రి గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా శంఖారావం బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి టీడీపీ మ్యానిఫెస్టో పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను, బాపట్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి తేన్నేటి కృష్ణ ప్రసాద్‌ను ఆశీర్వదించాలని ఓటర్లను విజయ్ కుమార్ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యామినిబాల, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు నల్లూరి నారాయణరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు అబ్బూరి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసి నల్లూరి అరుణకుమారి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కంకణాల గోపీకృష్ణ, కందుల రామారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి ఎంపి అభ్యర్థి మాగుంట

టిడిపితోనే పల్లె సీమల్లో ప్రగతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

టిడిపితోనే పల్లె సీమల్లో ప్రగతి సాధ్యమని టిడిపి ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. సోమవారం రాత్రి వారు పెద్దదోర్నాలలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ వైసీపీ పాలనలో అవినీతి, అరాచకం, దౌర్జన్యాలు తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించాలన్నా, పల్లె సీమలు అభివృద్ధి కావాలన్నా టిడిపి అధికారంలోకి వస్తేనే సాధ్యమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు టిడిపికి పట్టం కట్టడం తథ్యమన్నారు. జరుగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు అంబటి వీరారెడ్డి, దొడ్డా శేషాద్రి, షేక్ మాబు పాల్గొన్నారు.

అరచేతిలోనే రాజకీయం

వాట్సాప్‌లో సందేశాల వెల్లువ ● మారిన పార్టీల ప్రచారాల తీరు

ప్రజాశక్తి-వేటపాలెం



ఒకప్పుడు ఎన్నికలంటే రోజువారి ప్రచారాలు, ఆయా రాజకీయ పార్టీ జెండాల రెపరెపలు, గ్రామగ్రామాన ఇంటింటి ప్రచారం, కరపత్రాల పంపిణీలు, ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారాల హోరు.. ప్రధాన వాణిజ్య సముదాయాల వద్ద చర్చోపచర్చలు జరుగుతూ సందడిగా ఉండేవి. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల పుణ్యమా అని ఇప్పుడు అంతా అరచేతిలో ప్రచారంలా మారింది. అభ్యర్థుల సందేశాలు నేరుగా ఓటర్లకు చేరుతున్నాయి. అరచేతిలో ఉన్న సెల్ ఫోన్స్ తెరిస్తే పోటీ చేసే అభ్యర్థులంతా కళ్లముందు కనిపిస్తున్నారు. ప్రధాన పార్టీలతో పాటు మిగతా అభ్యర్థులు సైతం సామాజిక మాధ్యమాల పై ఎక్కువగా ఆధారపడుతున్నారు. దీంతో కరపత్రాలు, గోడపత్రికల ముద్రణ, పార్టీ జెండాలు, బ్యానర్లు భారీగా తగ్గిపోయాయి. చీరాల నియోజకవర్గంలో ఎక్కువమంది ఫోన్ నంబర్లను అభ్యర్థులు ముందుగానే సేకరించారు. నియోజకవర్గంలో ఎలాంటి సమస్య ఉంది ఆ సమస్య పరిష్కారానికి తీసుకొని ఉన్న చర్యలు సైతం వివరిస్తున్నారు. ఇవన్నీ చెప్పి తమకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ప్రతి వాట్సాప్ గ్రూపులో నాలుగైదు వందల మంది ఓటర్లు ఉండేలా చూసుకుంటున్నారు. ఎక్కడికక్కడ ఒక్క గ్రూపుకి ప్రధాన అనుచరుడు అడ్మిన్‌గా వ్యవహరించి సామా జిక మాధ్యమాల్లో ప్రచారాన్ని హోరెత్తిస్తు న్నారు. స్మార్ట్ ఫోనే కాదు చిన్న ఫోన్లు వాడేవారికి అందేలా ఎస్ఎంఎస్‌లు పంపు తూ ఓట్లు అడుగుతున్నారు. ఎప్పుడు ఎక్కడ ప్రచార సమావేశాలు ఉన్నాయో సైతం ఆయా గ్రూపులోనే కార్యాచరణ సాగిస్తున్నారు. అగ్ర నాయకుల సందేశాలను కూడా వాటిలోనే అందరికీ చేరవేస్తున్నారు. నేరుగా అభ్యర్థి సందేశం అవతలిపక్షం చేసిన ఆరోపణలకు సమాధానాలు సైతం వివరిస్తున్నారు. మరోవైపు ఫ్రాడ్ కాల్స్ పేరుతో ఎప్పుడు పడితే అప్పుడు చీరాల నియోజకవర్గంలో మీరు ఎవరికి ఓటు వేయనున్నారు తెలియజేయండి అంటూ ఫోన్ కాల్స్ ప్రజలను వేధిస్తున్నాయి. అత్యవసర పనులలో ఉండే ప్రజలకు సామాజిక మాధ్యమాల ఫోన్ కాల్స్ విసుగు తెప్పిస్తున్నాయి. ఎవరో ఫోన్ చేసినట్లే రింగు హల్చల్ చేస్తుంది. ఫోన్ లిఫ్ట్ చేయగానే 'మీరు ఏ పార్టీకి ఓటు వేయదలుచుకున్నారు' అంటూ సందేశం వెలువడుతుంది. ఫ్రాడ్ కాల్స్ గురించి సంబంధిత ఎలక్షన్ కమిషన్ ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న గూడూరి ఎరిక్షన్‌బాబు

ఎన్నికల ప్రచారం


ప్రజాశక్తి-పెద్దారవీడు

మండలంలోని హనుమాన్‌జంక్షన్(కుంట), తోకపల్లి గ్రామాల్లో టిడిపి వైసిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు, టిడిపి ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, నాయకులు గొట్టం శ్రీనివాసరెడ్డి, దుగ్గెంపూడి కొండారెడ్డి, దొడ్డా భాస్కర్‌రెడ్డి, దుగ్గెంపూడి మల్లారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

30 కుటుంబాలు వైసీపీలోకి..

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నాగార్జున రెడ్డి సమక్షంలో నరవ బయనపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ కుందూరు నాగార్జున రెడ్డి వైసీపీ కండువా కప్పి వైసీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కుందూరు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ వైసీపీ అందిస్తున్న సంక్షేమాన్ని చూసే ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు వైసీపీలోకి వస్తున్నారని అన్నారు. బూటకపు హామీలతో ప్రజలను మోసం చేయకుండా పేద ప్రజలకు సంక్షేమాన్ని అందించిన ఘనత ఒక్క సీఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. పార్టీలో చేరినవారు మాట్లాడుతూ మే 13న జరగబోయే ఎన్నికల్లో వైసీపీ గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కడప వంశీధర్‌రెడ్డి, నరవ సర్పంచ్ బండి శ్రీనివాసులు, బత్తెం ఓబుళరావు తదితరులు పాల్గొన్నారు.



వైసీపీలో చేరిన వారితో కుందురు నాగార్జునరెడ్డి

ప్రజల్లోకి సూపర్ సిక్స్ పథకాలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం తెలుగు యువత ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంతనూతలపాడు నియోజకవర్గ అబ్జర్వర్ చౌటా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అలాగే జగన్ సర్కార్ ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ప్రజల పొలాలను ప్రజలకు చెందకుండా చేస్తారని, ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రజలకు ఇవ్వకుండా జిరాక్స్ పత్రాలు ఇస్తారని, ఈ యాక్టును ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని కోరారు. ఈ సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బాచిన రామ్ అశోక్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి అడక స్వాములు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, నియోజకవర్గ యువత ప్రధాన కార్యదర్శి పరుశు సురేంద్రబాబు, మండల యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ అబ్జర్వర్ చౌటా శ్రీనివాసరావు

వడ్డెరపాలెం వాసులు జనసేనలో చేరిక

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట వడ్డెరపాలెం వైసిపికి చెందిన పలువురు జనసేన పార్టీలో చేరారు. తన్నీరు వంశీ పులి కిషోర్, తన్నీరు జగదీష్, తన్నీరు సాయి, సానంగుల గణేష్, కొమ్ము రాము, గుంజి ప్రసాద్, గుంజి బాలాజీ, తన్నీరు సతీష్, బండారు సతీష్, గుంజి వేణు, తన్నీరు రాజేంద్ర, తన్నీరు రాకేష్, బండారు నాని, గుంజి వంశీకృష్ణ, కొప్పోలు పవన్ కళ్యాణ్, మైల వెంకట్, తన్నీరు వెంకటేష్, తమ్మిశెట్టి ఆకాష్ తదితరులు వైసిపిని విడిచి జనసేన పార్టీలో సోమవారం చేరారు. ఎస్ఎన్ పాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరు వెంకటేశ్వరరావు (బాబు) ఆధ్వర్యంలో చేరారు. వీరికి జనసేన కండవాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఎన్డీఏ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్ బాపట్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ల గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వివరం గోవిందయ్య, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జనసేనలో చేరుతున్న వడ్డెరపాలెం వైసిపి కార్యకర్తలు

FORMAT C-1
(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)
DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) no. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. union of India &Anr.)

Name and Address of Candidate : **ANNA VENKATA RAMBABU**
10-104-12A, JAWAHAR NAGAR COLONY,
MARKAPUR-523316, ANDHRA PRADESH

Name of the Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESSPARTY**
Name of the Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**
Name of the Constituency : **111-MARKAPURAM ASSEMBLY CONSTITUENCY**

I, ANNA VENKATA RAMBABU, a candidate for the above mentioned election declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	Case.No.& dated	Status of Case(S)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1.	1st A.J.M.F.C COURT. MARKAPUR	Cr.No.99/2024 DT:17.04.2024	UNDER INVESTIGATION	171(F),171(H) OF IPC, 155(2) CrPC; THE ALLEGED OFFENCE IS VIOLATION OF MODEL CODE OF CONDUCT ALLEGED IN ISSUING PETROL COUPONS TO BIKES
2.	1st A.J.M.F.C COURT. MARKAPUR	Cr.No.87/2024 DT:04.04.2024	UNDER INVESTIGATION	171(F) IPC; THE ALLEGED OFFENCE IS VIOLATION OF MODEL CODE OF CONDUCT IN SUPPLYING OF FOOD FOR PUBLIC IN MEETING
3.	1st A.J.M.F.C COURT. MARKAPUR	Cr.No.71/2024 DT:22.03.2024	UNDER INVESTIGATION	171(F) OF IPC; THE ALLEGED OFFENCE IS VIOLATION OF MODEL CODE OF CONDUCT IN PARTICIPATING SLAB WORK INAUGURATION

(2) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of the Court & date(s) of order (s)	Description of offences (s) & punishment imposed	Maximum Punishment imposed
NIL AND HENCE NOT APPLICABLE			

Sd./- **ANNA VENKATA RAMBABU**
MLA CONTESTING CANDIDATE, MARKAPURAM
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY-2024 (GENERAL)

FORMAT C-1
(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)
DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September 2018 of Hon'ble Supreme CourtWP(Civil) No 536 of 2011 (Public Interest Foundation & others Vs. Union ofIndia &Anr.)

Name and Address of Candidate : **RAVINDRANADH TAGORE GERA**
8-50, DAGGUBADU VILLAGE,
KARAMCHEDU MANDAL
BAPATLA DISTRICT

Name of the Political Party : **INDEPENDENT**
(Independent candidates should write
Name of the Election : **General Elections of Legislative Assembly, Andhra Pradesh State-2024**
Name of the Constituency :**104-PARCHUR ASSEMBLY CONSTUENCY,**

I, Sri. Ravindranadh Tagore GeraS/o Gera Koteswara rao, a candidate for the abovementioned election, declare for public information and following details about my criminalantecedents.

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	Case.No.& dated	Status of Case(S)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1.	JFMC, Prchur	1.Cr.No.78/2021 2.Cr.No.120/2021 3.Cr.No.38/2022 4.Cr.No.78/2022 5.Cr.No.161/2023 6.Cr.No.104/2023	Cases are Pending	He was figured as A3, came their abused his daughter and asending moter cycle took her to alre bridge and committed her one hour than Ravindranath tagore took his her house and advise to marry A1.
1.	2nd ADJ Court Ongole	SC. NO .64/2022	Appearance	Pending Case (For examination) Threatening the witnesses in pocso case.

Sd./- **(RAVINDRANADH TAGORE GERA)**
104-PARCHUR ASSEMBLY CONSTUENCY, ANDHRA PRADESH.

Format C-1

(for Candidate to Publish in Newspapers, TV)

Declaration about criminal cases :

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

(1) Name and address of candidate : Sri Guduri Erixion Babu Father's name Abraham, aged about 55 years, resident of 2-102, Chenchu Lakshmi Nilayam, Veginati Street, Andhra Pragathi Bank Back side, Yerragondapalem Town and Mandal, Prakasam District - 523329.

(2) Name of political Party : **Telugu Desam Party** (Independent candidates should write "Independent" here)

(3) Name of Election : **GENERAL ELECTION - 2024** (Member of Legislative Assembly)

(4) Name of Constituency : **102 - YERRAGONDAPALEM ASSEMBLY CONSTITUENCY**

I **GUDURI ERIXION BABU** (Name of candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

11 (a)	FIR No. with name and address of Police Station concerned	Cr.No. 220/2023 Marur Police Station Martur, Bapatla District	Cr.No. 135/2022 Ongole One Town Police Station, Ongole Prakasam District	Cr.No. 35/2022, Dornala Police Station, Prakasam District.	Cr.No. 24/2022 of Markapur Rural police Station Prakasam District
(b)	Case name of the Court	A.J.F.C.M Addanki Bapatla District	MC. 133/2022 in Cr.No. 135/2022 Mandal Executive Magistrate, Ongole	CC.No. 568/2023 in A.J.F.C.M Court Markapur in A.J.F.C.M, Court Prakasam District	C.C.No. 413/2022 in A.J.F.C.M. Court Markapur Markapur
(c)	Section (S) of Concerned acts /codes involved (give number of the section, e.g. section of IPC etc)	U/S 143,149,188 341, of IPC	U/s 143, 341 of IPC	U/s 143,283,341,188 r/w 149 of IPC	U/S 188, r/w. 149 of IPC
(D)	Brief descriptionof offence	My self along with the followers of TDP, Staged a Dharna and taken a rally on the High	A Dharna was organised in front of RIMS Hospital Ongole with the followers of TDP	My self and some other TDP followers held a Dharna at Dornala Nataraj Centre on 9-03-2022 at 11.30 A.M	A Dharna my self along with TDP in Charge Markapur held a Dharna for Velugonda Project near Haiway bridge on NH 565. Dated 9-02-2022
(E)	Wherether Charges have been framed (mention YES/No)	No	No	No	No
(F)	If answer against (e) above is yes, then give the date of which charges were framed	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable
(G)	Wherther any appeal /application for revision has been field against the proceedings (mention yes/No)	No	No	No	No

(B) Details about cases of conviction for criminal Offences :

S.No.	Name of the Court & Date(s) of of order (S)	Description of & Punishment Imposed	Maximum Punishment imposed	
1	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable

I In the cate of election to council of States of election to legislative Council by MLA's mention the election concerned in the place of name of constituency

Sd/- Sri Guduri Erixion Babu

MLA CONTESTING CANDIDATE, Telugu Desam Party, 102-YERRAGONDAPALEM ASSEMBLY CONSTITUENCY

ప్రత్యేక పోలింగ్ కేంద్రం సందర్శన

మౌలిక సదుపాయాలు పరిశీలించిన కలెక్టర్


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పొరుగు జిల్లాలలో ఓటర్లుగా ఉండి ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ కేంద్రం కేంద్రీయ విద్యాలయాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్‌దినేష్ కుమార్ సోమవారం సందర్శించారు. ఈ ఓటర్లు తమ స్వస్థలాలకు వెళ్లి ఓటు వేసే బదులు ఇక్కడే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ పోలింగ్ కేంద్రంలో కల్పించిన మౌలిక సదుపాయాలను ఆయన పరిశీలించారు. ఓటర్ల సందేహాలను నివృత్తి చేసేందుకు హెల్ప్ డెస్క్, మంచినీటి సదుపాయం, మొబైల్ ఫోన్స్ డిపాజిట్ శిబిరం, ప్రత్యేకంగా టెంట్లు, కుర్చీలు, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ఏర్పాటు చేసిన తీరును ఆయన పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు వేల మందికి పైగా ఓటర్లకు ఇక్కడ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడడంతో పాటు వేసవిని దష్టిలో పెట్టుకుని అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. ఈ కేంద్రంలో మొత్తం 13 గదులను ప్రత్యేకంగా కేటాయించామని, వివిధ జిల్లాలలోని పలు నియోజకవర్గాలకు చెందిన ఓటర్లు త్వరగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఈ విధమైన వెసులుబాటు కల్పించామన్నారు. తొలి రోజైన సోమవారం నెల్లూరు జిల్లాలో ఓటు కలిగిన ఉద్యోగులకు ప్రాధాన్యత కల్పించామన్నారు. మంగళవారం బాపట్ల జిల్లాలో ఓటు కలిగిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఈ రెండు జిల్లాలు కాకుండా ఇతర జిల్లాలో ఓటు ఉన్నవారు బుధవారం లోగా ఎప్పుడైనా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. దాదాపు 120 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఓటర్లు జిల్లాలో ఈ విధంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఇక్కడ పోలైన అన్ని ఓట్లను ఈనెల 10వ తేదీన రాష్ట్రస్థాయిలో ప్రధాన ఎన్నికల అధికారి (సిఈఒ) కార్యాలయంలో సంబంధిత జిల్లాలవారీగా పరస్పరం బదిలీ చేసుకుంటామన్నారు. కలెక్టర్ వెంట డిఆర్‌ఒ ఆర్.శ్రీలత, పోస్టల్ బ్యాలెట్ల జిల్లా నోడల్ ఆఫీసర్ విశ్వేశ్వర రావు, ఒంగోలు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ జివి సుబ్బారెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు. అనంతరం స్థానిక డిఆర్ఆర్ మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు. పోలింగ్ జరుగుతున్న తీరును ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

జాజీ సాఫ్ట్‌వేర్ కంపెనీకి ఇన్నోవేషన్ అవార్డు


శివరామబ్రహ్మం

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలుకు చెందిన జాజీ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ప్రతిష్టాత్మక బీపీసీఎల్ ఇన్నోవేషన్ అవార్డు సాధించింది. సాంకేతిక ఆవిష్కరణలో జాజిటెక్ నూతన ఆవిష్కరణలకు గుర్తింపుగా పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ టిఫిక్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ డాక్టర్ అనిల్ కకోద్కర్ అవార్డును అందజేశారు. కెమికల్ ఇంజినీర్ అయిన కొండపి వీర శివరామబ్రహ్మం 2013లో జాబీ టెక్నాలజీస్‌ను ప్రారంభించారు. ఒంగోలు కేంద్రంలో నిర్వహిస్తున్న కంపెనీకి ప్రతిష్టాత్మకమైన అవార్డు గెలుచుకోవడం ద్వారా ప్రత్యేక గుర్తింపు సాధించింది. ఈ అవార్డు తయారీ పరిశ్రమలో వినూత్న పరిష్కారాలను రూపొందించడంలో బాధ్యత మరింత పెంచిందని కంపెనీ సీఈఓ కొండపి వీర శివరామబ్రహ్మం తెలిపారు. ఒంగోలు టెక్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు కేంద్రంగా ఆవిర్భవిస్తున్నందున, జాజీటెక్ విజయం తరువాతి తరం ఆవిష్కర్తలకు, స్థానిక ప్రతిభావంతుల సామర్థ్యాన్ని ఉపయోగించుకునేందుకు ప్రేరణగా ఉండనుందని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మక ఈ అవార్డుకు 200 అప్లికేషన్‌లు దరఖాస్తు చేయగా.. ఐఐటీ ముంబై, భారత్ పెట్రోలియం జాజీ టెక్నాలజీస్‌ని ఎంపిక చేసింది.

ప్రత్యేక ప్రణాళికతో 'ఒంగోలు' అభివృద్ధి

టిడిపి అభ్యర్థి దామచర్ల


దామచర్లను సత్కరిస్తున్న అభిమానులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రత్యేక ప్రణాళికతో ఒంరగోలు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని టిడిపి–బిజెపి–జనసేన కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఉదయం ఒంగోలు నగరంలోని 14,15వ డివిజన్‌లలో రోడ్డు షో నిర్వహించారు. రోడ్ షో చేపట్టిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధనరావుకి ఆయా డివిజన్ల అధ్యక్షులు ఆధ్వర్యంలో భారీ గజమాలలతో స్వాగతం పలికారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా మహిళా కార్యకర్తలు రోడ్ షోలో పాల్గొనటం విశేషం. కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి ఒంగోలు నియోజకవర్గ కన్వీనర్ యానం చిన్న యోగయ్య యాదవ్, బొద్దులూరి ఆంజనేయులు, టిడిపి నాయకులు శింగరాజు రాంబాబు, పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, తాతా ప్రసాద్, అయినాబత్తిని ఘనశ్యాం, బెల్లం సత్యనారాయణ, ఆత్మకూరి బ్రహ్మయ్య, బండారు మదన్, జనసేన పార్టీ నగర అధ్యక్షులు మలగా రమేష్ పాల్గొన్నారు

కూటమి గెలుపు..అభివృద్ధికి మలుపు..


ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కూటమి గెలుపు.. అభివృద్ధికి మలుపు అని టిడిపి కూటమి ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. సోమవారం రాత్రి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబుతో కలిసి మండలంలోని గురిజేపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు కందుల నారాయణ రెడ్డి, వేగినాటి శ్రీనివాసర్, మంత్రూ నాయక్, గురిజేపల్లి జిలాని, చిట్టేల వెంగళరెడ్డి, బివి సుబ్బారెడ్డి, కె భాస్కర్, తోటా మహేష్ నాయుడు పాల్గొన్నారు.


చంద్రబాబును సిఎం చేసుకుందాం

రాష్ట్రాభివృద్ధి కోసం టిడిపి అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవడమే మనందరి లక్ష్యమని టిడిపి ఒంగోలు ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన యర్రగొండపాలెం వచ్చారు. టిడిపి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, కొత్తమాసు సుబ్రమణ్యం, గోళ్ల సుబ్బా రావు, చలువాది శ్రీను పాల్గొన్నారు.

టిడిపి ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి


మాట్లాడుతున్న మాగుంట శ్రీనివాసులురెడ్డి

పుల్లలచెరువు: టిడిపి కూటమి గెలుపు ఖాయమని, నెల రోజుల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాబోతున్నారని, మన సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని టిడిపి ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబుతో కలిసి మండలంలోని మల్లాపాలెం, పాతచెరువు తండా, రాచకొండ, వెంకటరెడ్డిపల్లె, ఆర్ ఉమ్మడివరం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ మన్నె రవీంద్ర, మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, మాజీ ఎంపిపి సుందరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బాలినేని

మౌలిక వసతుల కల్పనకు కృషి

బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే నగరంలోని అన్ని మురికి వాడలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఒంగోలు ఎమ్మెల్యే, వైసిపి ఒంగోలు నియోజకవర్గ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. మన ఒంగోలు...మన వాసన్న ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం 7, 8, 9 డివిజన్‌లలో ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని కోరారు. అనంతరం ఆయా డివిజన్‌లలో రోడ్‌షో నిర్వహించారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, వైసిపి నగర అధ్యక్షులు కటారి శంకర్, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.


ప్రచారంలో ఇండియా వేదిక నాయకులు

'ఆమంచి'కి ఓటేయండి..

ఇండియా వేదిక నేతల ప్రచారం

ప్రజాశక్తి-చీరాల

చీరాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ గతంలో నియోజకవర్గంలో చేసిన అభివద్ధి పనులను చూసి ప్రజలు అందరూ ఓట్లు వేసి.. గెలిపించాలని ఇండియా వేదిక నాయకులు అన్నారు. సోమవారం ఆమంచి కష్ణమోహన్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నుండి గడియార స్తంభం సెంటర్ పలు ప్రధాన కూడలిలో సిపిఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్టానికి ప్రత్యేక హోదా తీసుకొస్తానని మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రత్యేక హోదా ఊసే లేకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఎన్నికల్లో ఆమంచి కష్ణమోహన్‌కు, బాపట్ల పార్లమెంటు అభ్యర్థి జెడి శీలానికి ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు పులిపాటి బాబురావు అధ్యక్షతన జరిగిన ప్రచార కార్యక్రమంలో చీరాల సిపిఎం కార్యదర్శి ఎన్ బాబురావు, పి కొండయ్య, పి కిరణ్, సిపిఐ నాయకులు శామ్యూల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం శామ్యూల్ మోజెస్, జూలియన్, దేటా జోసఫ్, దేవరపల్లి బాబురావు, బుజ్జి, పలువురు పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థి కొండయ్యను గెలిపించండి

వంగవీటి రాధా

ప్రజాశక్తి-చీరాల

రాష్టానికి పూర్వ వైభవం రావాలి అంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని టిడిపి సీనియర్ నాయకులు వంగవీటి రాధా అన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య ను గెలిపించాలని కోరుతూ పట్టణంలోని వైకుంఠపురం, పలు వార్డులలో ఆయన కొండయ్య గెలుపుకోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, రాష్ట్ర ప్రజలు టిడిపిని విశ్వసిస్తూ ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వం గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర అభివద్ధి కోసం చేసింది ఏమీ లేదన్నారు. ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎంఎం కొండయ్యకు, ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌కు చీరాల ప్రజలు అందరూ మద్దతు తెలిపి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముందుగా వార్డులోని ప్రజలు వంగవీటి రాధాకు పూలతో ఘనస్వాగతం పలికారు. ఆయన వెంట కొండయ్య తనయుడు గౌరీ అమర్నాథ్, టిడిపి కూటమి నాయకులు, మహిళలు ఉన్నారు.


ప్రచారం చేస్తున్న వంగవీటి రాధా

సైకో ప్రభుత్వాన్ని సాగనంపుదాం..

రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన రాజ్యమేలుతోందని, ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని సాగనంపాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని బెస్తపాలెం, కొట్ల బజారులో గడపగడపకూ టిడిపి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికలలో చీరాలలో గెలుపే లక్ష్యంగా ప్రజలు అందరూ ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా తెన్నేటి కష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం పలు వాడరేవు పీక్కి నారాయణ ఆధ్వర్యంలో పలువురు టిడిపిలోకి చేరారు. కార్యక్రమంలో గజవల్లి శ్రీనివాసరావు, ఎంఆర్ఎఫ్ రమేష్, తుపాకుల రఘునాథ్ బాబు, కొండ్రు రత్నబాబు పాల్గొన్నారు.